మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 12.05.2026 | సంపుటి : 01 | సంచిక : 126 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 12.05.2026 | Volume : 01 | Issue : 126 | Pages : 12 | Cost : 2/- |




## అభివృద్ధికి కేంద్ర సహకారం
# తప్పనిసరి


2లో

- రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు
- రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరాం
- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేతు
- బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ
- విభజించు పాలించడం బిజెపి రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం
- మోడీ పాలానాను భవ రాహిత్యంతో దేశానికి నష్టం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

## తమిళనాడు సిఎం విజయ్
# ఆదర్శం

● స్టాలిన్, వైకోల ఇంటికి వెళ్లి వారితో భేటీ ● మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిఎం ● ఎమ్మెల్యేగా సోమవారం అసెంబ్లీలో ప్రమాణం



**చెన్నై, మే 11 :** తమిళనాడు కొత్త సీఎం విజయ్ – మాజీ సీఎం ఎంకే స్టాలిన్ తో భేటీ అయ్యారు. టీవీకే చీఫ్ సోమవారం డీఎంకే అధినేత నివాసానికి వెళ్లి కలిశారు. స్టాలిన్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు. ఈ నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఖజానాను గత డీఎంకే ప్రభుత్వం ఖాళీ చేసిందని ఇప్పటికే విజయ్ ఆరోపించారు. దీనికి స్టాలిన్ కూడా బదులిచ్చారు. అప్పులు పరిమితికి లోబడే ఉన్నాయన్నారు. కొవిడ్ లాంటి విపత్తును ఎదుర్కొని, నిధులు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టించిన భాజపాను తట్టుకుని దీటుగా నిలబడ్డామని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. టీవీకే విజయ్ నేతృత్వంలో ఆదివారం తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మే 13న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో బలపరీక్ష ఎదుర్కోనుంది. మరోవైపు నేడు కొత్తగా ఎన్నికైన

మిగతా2లో...

## గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

- రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు
- కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్ రావు



**వరంగల్,మే 11 :** లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక

మిగతా2లో...

## రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

● అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మాటలెందుకు..? ● ప్రధాని పర్యటనపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే 11** ప్రధానమంత్రి మోదీ తెలంగాణకు వచ్చి అభివృద్ధికి నిధులేమీ ఇవ్వకుండా పెట్రోల్, బంగారం, వంట నూనె వాడవద్దని చెప్పి వెళ్లారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. తెలంగాణకు ప్రధాని వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ అభివృద్ధికి నిధులేమీ ప్రకటించకుండా పెట్రోల్, డీజిల్ వాడవద్దు.. బంగారం కొనవద్దు.. వంట నూనె వాడవద్దు అని చెప్పడం ప్రధాని హోదాకు తగదని అన్నారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. వేలాది కార్లతో రోడ్ షో చేసిన మోదీ ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు కలిగించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయాలని భాజపా నేతలు గతంలో డిమాండ్ చేశారని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం

మిగతా2లో...

## మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల
# యూరియా బఫర్ స్టాక్

- రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 90 శాతం సరఫరా చేయాలి
- రైతులకు నానో యూరియాపై కంపెనీలు కూడా అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ మార్గదర్శకంగా కేంద్రం సరికొత్త యాప్
- ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష



**హైదరాబాద్,మే 11 :** జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, మే నెలాఖరు నాటికి కనీసం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన యూరియా ను అత్యవసరంగా రాష్ట్రానికి తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా, నిల్వలు మరియు నానో యూరియా వినియోగంపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత / జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం

మిగతా2లో...

## గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్


2లో

## గోదావరి పుష్కరాల్లోపు పోలవరం
# పూర్తి చేయండి

- పోలవరం పెండింగ్ అంశాలను పరిష్కరించండి
- తొలిదశ నిర్మాణాలను పూర్తి చేయడానికి సహకరించండి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌ను కోరిన సిఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ, మే 11 :**పోలవరం ప్రాజెక్టులో కీలకమైన అంశాలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. 2027 గోదావరి పుష్కరాల్లోపు ప్రతిష్ఠాత్మక పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీలో పర్యటించారు. మిగతా2లో...

## రాష్ట్రంలో పెట్టుబడుల
# ఆకర్షణకు కృషి

- పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ఆస్తకి
- పరిశ్రమల శాఖ అధికారులతో సిఎస్ సమీక్ష



**హైదరాబాద్, మే 11 :** తెలంగాణ రైజింగ్ –2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించ డానికి పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి. ఆదేశాల మేరకు పరిశ్రమలశాఖ అధికారు లతో, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లతో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్క ర్ రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలశాఖపై

మిగతా2లో...

## బండి కుమారుడి కేసుపై
# సిఎం సీరియస్

- విచారణకు డిజిపిని ఆదేశించిన రేవంత్
- సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు


2లో


2లో

## కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

- కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి

# అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

**హైదరాబాద్, మే 11 :** రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్‌ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్‌ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.

# రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన 12 ఏళ్లలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్‌ఆర్‌ఆర్ నిధులు, మెట్రో నిధులు, రేడియల్ రోడ్లు, గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు సహ రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి అంశాలపై తెలంగాణలోని 8 మంది భాజపా ఎంపీలు.. ఒక్క వినతిపత్రమైనా ఇచ్చారా? అని మంత్రి నిలదీశారు. బీసీ హక్కులు, దేవాలయాల అభివృద్ధి, క్యూర్ ఏరియా అభివృద్ధి వంటి కీలక అంశాలపై తెలంగాణ భాజపా నేతలు మాట్లాడటం లేదని మంత్రి విమర్శించారు. రాహుల్ సూచనలతో తెలంగాణలో కులగణన నిర్వహించామని, జనగణనలో బీసీ కులాల వివరాలు చేర్చాలని కేంద్రాన్ని కోరినా మోదీ సర్కార్ స్పందించడం లేదని మంత్రి పొన్నం ఆరోపించారు. బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో కేంద్ర మంత్రి హోదా ఉపయోగించి విచారణ అడ్డుకోవద్దన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని, దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

# గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అలాగే, పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీకి సంబంధించిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చర్చించారు. ఈ క్రమంలోనే సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే తాను స్వయంగా ఐదుసార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించి నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 2026 ఏప్రిల్ 2వ తేదీ నాటికి కొత్త డయాఫ్రామ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని, గ్యాప్ 1, గ్యాప్ 2లలో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగు తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్ లో ఉందనే కారణంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించు కోవాలని కేంద్ర జలశక్తి మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినట్లు వివరించారు. ప్రస్తుతం కుడి కాలువ 95 శాతం మేర.. ఎడమ కాలువ పనులు 78 శాతం మేర పూర్తి అయ్యాయని తెలిపారు. కాలువల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీయింబర్స్ చేయాలని జలశక్తి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు తదుపరి పనులకు సంబంధించి అవసరమైన నిధులను కూడా మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి సించాయి యోజన కింద ఏపీలోని వివిధ పథకాల పునరుద్ధరణ, ఆధునికీకరణకు నిధులు మంజూరు కోరుతూ లేఖ ఇచ్చారు. హర్ ఖేత్ కో పానీ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కుంటల మరమ్మతులు, పునరుద్ధరణ ,ఆధునికీకరణ, కాలువల పూడిక తీత, గట్ల బలోపేతం లాంటి పనులు చేయాల్సి ఉందన్నారు. ఏపీ వ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణ కోసం రూ.285 కోట్ల నిధులను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ ఆలమట్టి ఎత్తు పెంచే అంశంపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయొద్దని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట ఎత్తును 519.60 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని.. ఎలాంటి సాంకేతిక, పాలనా పరమైన అనుమతులు మంజూరు చేయొద్దని సీఎం చంద్రబాబు సూచించారు. అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ ఫేజ్-ఎఎఎ కింద భూసేకరణ ఇతర సన్నాహక పనులు చేయకుండా కర్ణాటకను ఆదేశించాలని, సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చేంత వరకూ యథాతథ స్థితిని కొనసాగించాలని కోరారు. రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల దాహార్తిని తీర్చే పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. గోదావరి నుంచి సముద్రంలోకి వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలను మళ్లించేలా పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతున్నట్లు వెల్లడించారు. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. ఏపీ నీటి అవసరాలకు అనుగుణంగా 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనికి అవసరమైన భూసేకరణ కోసం ఒడిశాను ఆదేశించాల్సిందిగా

# రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్శణకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆస్తకి చూపుతున్నారని, ఆ దిశలో పరిశ్రమలశాఖ అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎం.ఒ.యు.లతోపాటు పెట్టుబడి దారులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలతోపాటు ఆయా రంగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా పెట్టుబడుదారులకు తెలియపరిచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాలని సిఎస్ తెలిపారు. భారీ పెట్టుబడులతో పాటు స్థానిక యువతకు అధిక స్థాయిలో ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫార్మా రంగం, చేనేత ఉత్పత్తులు, టెక్స్ టైల్ పార్కులు, ఐటి పరిశ్రమలు, డేటా సెంటర్లు, డ్రైపోర్టులు సంబంధిత రంగాల్లో పారిశ్రామికవేత్తలు భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారని, తెలంగాణ రైజింగ్ -2047 విజన్ కు వారు ఆకర్షితులవుతున్నందున అధికార యంత్రాంగం కూడా తగు కార్యాచరణ ప్రణాళికతో వారిని ప్రోత్సహించాలన్నారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ తదితర ఐటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తు న్నారని అధికారులు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, డెయిరీ ఉత్పత్తుల రంగంలో కూడా పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పెట్టుబడులతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు అన్నారు.

# మే నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో పాటు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ మరియు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, కేంద్రం 10 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందన్నారు. ఆ కేటాయింపుల ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులు, జూలై మరియు ఆగస్టు నెలల్లో నెలకు 1.50 లక్షల మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్‌లో 1 లక్ష మెట్రిక్ టన్నుల సరఫరా ఉంటుందని కేంద్రం తెలిపిందన్నారు. ఏప్రిల్ నెలలో కేటాయించిన 2 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.53 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని, మే నెలలో ఇప్పటివరకు 48,985 మెట్రిక్ టన్నులు అందాయని అధికారులు వివరించారు. ూష్ట్రంలోనే ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో కనీసం 90 శాతం తెలంగాణ అవసరాలకే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర వనరులను వినియోగించి ఇక్కడే ఉత్పత్తి జరుగుతున్న యూరియా, రాష్ట్ర రైతులకు అవసరమైన సమయంలో అందకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ అంశంపై రామగుండం ఎరువుల కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గత నెలలో కేటాయింపుల మేరకు సరఫరా చేయని కంపెనీలు, మిగిలిన పరిమాణంతో పాటు ఈ నెల కోటాను కూడా సమయానికి సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రేక్ పాయింట్లకు చేరిన యూరియాను జిల్లాలకు తరలించే ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని, హ్యాండ్లింగ్ మరియు రవాణాలో నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను హోల్ సేల్ మరియు రిటైల్ లో ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర యూరియా యాప్ ను మార్గదర్శకంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎరువులను అందించేందుకు ఒక సరికొత్త యాప్ ను తీసుకువస్తుందని మంత్రి అన్నారు.

# తమిళనాడు సిఎం విజయ్ ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. సిఎం విజయ్ ముందుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. నిన్న మంత్రిగా ప్రమాణం చేసిన యువనేత కీర్తన.. నేడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. ఎలక్షన్ సర్టిఫికేట్‌ను తీసుకురాకపోవడమే అందుకు కారణం. తర్వాత వెనక్కి వెళ్లిన ఆమె దానిని తీసుకొచ్చి, సమర్పించడంతో ఎట్టకేలకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఇకపోతే సాధారణ స్థాయి నుంచి వచ్చానంటూ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకార కార్యక్రమం నుంచి నిరాడంబరతను చాటుకుంటున్న విజయ్ వరుస ప్రశంసలు అందుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. చెన్నైలోని ఎండీఎంకే చీఫ్ వైకో ను సోమవారంనాడు ఆయన నివాసానికి వెళ్లి విజయ్ కలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ఫోటోలు దిగారు. వైకో ఇంట్లో పనిచేసే మహిళా సిబ్బందిని సైతం ఆత్మీయంగా పలుకరించడంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు. విజయ్ నిరాడంబరతకు ఇది నిదర్శనమంటూ ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వైకో ఇంటికి వచ్చిన విజయ్‌కు ఆయన సాదర స్వాగతం పలికారు. తన కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం తన ఇంట్లో పనిచేసే మహిళా సిబ్బందిని పరిచయం చేస్తూ, వీరంతా విజయ్‌కు పెద్ద అభిమానులనీ, విజిల్ గుర్తుకే ఓటు వేశారని చెప్పడంతో అక్కడ అహ్లాద వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని అంత దగ్గరగా చూడటంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు. విజయ్ సైతం ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ఫోటోలు దిగారు. విజయ్ సాధారణ వ్యక్తిత్వం, నిరాడంబరతకు ఇది నిదర్శనమంటూ నెటిజెన్లు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. వైకో పట్ల విజయ్ సైతం తన అభిమానాన్ని చాటుకున్నారు. వైకో ప్రసంగాలు, రాజకీయ సామర్థ్యాన్ని ప్రశంసించారు. 'నేను మీ అభిమానిని' అంటూ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తొలి రాజకీయ ప్రసంగం విక్రవాండిలో చేశానని, ఆ ప్రసంగానికి ముందు తాను వైకో ప్రసంగాలను పదేపదే చూశానని తెలిపారు.

# బండి కుమారుడి కేసుపై సిఎం సీరియస్

**హైదరాబాద్, మే 11 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై నమోదు అయిన పోక్సో కేసుపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఈ మేరకు రాష్ట్ర డీజీపీని ఆదేశించారు సీఎం. కేసులో పక్షపాత ధోరణి లేకుండా విచారణ చేయాలని.. బాధితులకు న్యాయం జరగాలని సూచించారు.హైదరాబాద్ సిటీలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై పోక్సో కేసు నమోదు అయ్యింది. 17 ఏళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధిత కుటుంబం కంప్లయింట్ చేసింది. మే 8వ తేదీన కంప్లయింట్ చేస్తే.. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్ ను ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రధాని మోదీ పర్యటన, భద్రతా ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉండటంతో ఆలస్యం అయినట్లు డీజీపీ వెల్లడించారు.

# కార్మికుల సంక్షేమమే మా లక్ష్యం

**- కనీస వేతన సవరణపై సబ్‌కమిటీ భేటీలో భట్టి**

**హైదరాబాద్, మే 11** కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, అధికారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. శాస్త్రీయంగా కనీస వేతనాల సవరణ చేపడతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇతర రాష్ట్రాల కనీస వేతన విధానాలపై సమీక్షిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఉండాలని కమిటీ సభ్యులు తెలిపారు. కేవలం అంకెల్లో కాదని.. వాస్తవ అవసరాలకు తగ్గట్టే వేతనాలు ఉండాలని చెప్పుకొచ్చారు. దేశంలో ఉత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేస్తామని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లాభం చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. అన్నివర్గాల అభిప్రాయాలతో త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్మిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సూదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, మే 11 :**రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను లోక్ భవన్ లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలిసారు. జూన్ 12 న పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించే సభకు గవర్నర్ ను ఆహ్వానించారు. విద్యార్థులు పొగాకు, మద్యం ,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలని సభలో సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్న ప్రభుత్వం. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గతంలో సూచించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా. గవర్నర్ సూచన ను గౌరవిస్తు విద్యార్థులతో భారీ సభ ఏర్పాటు చేసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. గవర్రన్‌ను సిఎం ఆహ్వానించేందుకు కలిసారు.

# ప్రాణాలు పోతేనే స్పందిస్తారా..?

- 15 ఏళ్లుగా భయంతో బతుకుతున్న కుటుంబం.
- ఇంటికి గజం దూరంలో 200 కే వి ఏ సామర్థ్యం గల డబుల్ ట్రాన్స్ఫార్మర్‌ల డి.పి.
- పలు మార్లు పిర్యాదు చేసిన పట్టింపు శూన్యం.
- వినతి పత్రం అందజేసిన రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ జనరల్ సెక్రటరీ మారుపాక హరీష్..





**ఎల్లారెడ్డిపేట్ /ప్రజావాణి :**ఓ ఇంటిలో విద్యుత్ ట్రాన్స్ఫారం తో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని 15 సంవత్సరాలుగా సావాసం కొనసాగిస్తున్నరు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముష్కం విజయ్ గౌడ్ గారి కుటుంబం గత 15 సంవత్సరాలుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నీడలో ప్రాణభయంతో జీవిస్తోంది. ఇంటికి ఒక గజం దూరం,స్లాబ్ కి జానెడు దూరం లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ డి.పి. పైన రెండు ట్రాన్స్ఫార్మర్ లు ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ కి 100 కే వి ఏ ల కెపాసిటి కలదు. ప్రమాదకరంగా ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ ల కారణంగా చిన్నపిల్లలు, మహిళలు ఉన్న ఆ కుటుంబం ప్రతి క్షణం ఆందోళనతో గడుపుతోందని తక్షణమే చర్యలు తీసుకొని ట్రాన్స్ఫరాన్ని తొలగించాలని రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ జనరల్ సెక్రెటరీ మారుపాక హరీష్ వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..గల్ఫ్ దేశంలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న విజయ్ గౌడ్ "నా పిల్లలకు...నా భార్యకు ఏ క్షణంలోనైనా ప్రమాదం జరుగుతుందేమో"అనే భయంతో మానసిక వేదన అనుభవిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులకు, విద్యుత్ శాఖ అధికారులకు, సంబంధిత యంత్రాంగానికి ఎన్నోసార్లు వినతిపత్రాలు అందజేసినా, ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని రాష్ట్ర మానవ హక్కుల సంఘం యూత్ జనరల్ సెక్రటరీ హరీష్ తీవ్రంగా ఖండించారు. అలాగే వర్షాకాలం, విద్యుత్ లోపాలు, స్పార్కింగ్ వంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏ విషాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందనీ, ప్రమాదం జరిగిన తర్వాత పరామర్శలు, హామీలు ఇవ్వడం వల్ల ప్రాణాలు తిరిగి రావని, ఒక అమాయక కుటుంబం ప్రమాదంలో పడకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ అత్యంత ప్రమాదకర పరిస్థితిని గుర్తించిన రాష్ట్ర లీగల్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ యూత్ సెక్రటరీ మారుపాక హరీష్ వెంటనే స్పందించి, ఎన్‌డీపీసీఎల్ ఎల్లారెడ్డిపేట్ ఏ.ఏ.ఇ.ఏ.డీ.ఇ గార్లతో మాట్లాడి వినతిపత్రం అందజేశారు."ప్రజల ప్రాణ భద్రత విషయంలో అధికారుల నిర్లక్ష్యం అసలు సహించరానిది. ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదే అవుతుంది" అని హెచ్చరించారు.అధికారిక యంత్రాంగం ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన స్పందించి, ముష్కం విజయ్ గౌడ్ గారి ఇంటి పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను వెంటనే సురక్షిత ప్రదేశానికి తరలించి కుటుంబానికి రక్షణ కల్పించాలని మారుపాక హరీష్ అధికారుల ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భీమ్ యూత్ చీఫ్ సెక్రటరీ మిదిదొడ్డి అనిల్,సెక్రటరీ మారుపాక అజయ్‌లు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గుండు రామాంజి గౌడ్ నియామకం



**గరిడేపల్లి ప్రజావాణి మే 11:**సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా గరిడపల్లి మండలం, రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ సోమవారం నియమితుల య్యారు. రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి నియామక పత్రం అందజేశారు అంకితభావం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా రామాంజి గౌడ్ గుర్తింపు పొందారు.గరిడపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా..జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా..వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా పేరున్న రామాంజి గౌడ్‌కు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.తన నియామకంపై రామాంజి గౌడ్ స్పందిస్తూ.. తనపై నమ్మకముంచి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి కి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కి ,నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, వేనారెడ్డి కి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, హుజూర్ నగర్ నియోజకవర్గ మరియు గరిడే పల్లి మండల నాయకులకు, సర్పంచులకు కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలోని సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గరిడేపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు పెండెం శ్రీనివాస్ గౌడ్



**గరిడేపల్లి ప్రజావాణి మే 11:**గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం కు చెందిన అమరగాని బక్కయ్య కూతురు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి సభ్యులు పెండెం శ్రీనివాస్ గౌడ్ మరియు పోలంపల్లి నాగేశ్వరావు పోలంపల్లి ఆనంద్ బాబు మండ వ నాగేశ్వరావు అమర గాని సైదయ్య తదితరులు బంధుమిత్రులు పాల్గొన్నారుల

# శ్రీశైలం దేవస్థానంలోని సంప్రదాయబద్ధంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

- దేవస్థానంలో సంప్రదాయబద్ధంగా నిర్వహింపబడిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్
- ఉదయం శోభాయమానంగా జరిగిన కలశయాత్ర
- కలశయాత్రలో పాల్గొన్న సుమారు 1000 మంది భక్తులు
- శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞం
- ఎల్.ఈ.డి స్క్రీన్‌పై ప్రదర్శించబడిన జాతీయ ప్రసారం
- ఈ సాయంత్రం ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు





**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 11 (ప్రజావాణి)**దేవస్థానంలో ఈ రోజు (11.05.2026) సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది.దేవస్థానం కార్య నిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు,ధర్మకర్తలమండలి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కారుపర్తి నాగమల్లేశ్వరరావు, శ్రీ ఆకుల శ్రీనివాసులు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువురు దేవస్థానం అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.కార్యక్రమములో భాగంగా ఈ ఉదయం ఆలయప్రాంగణములోని అక్కమహాదేవి అలంకారమండపంలో సహస్రకలశారాధన కార్యక్రమం నిర్వహించబడింది.ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.తరువాత సహస్రకలశారాధన కార్యక్రమం జరిగింది. గంగానది పుణ్యనదీజలాలను కలశంలోకి ఆహ్వానిస్తూ కలశారాధన నిర్వహించబడింది. కలశారాధన తరువాత పుణ్యజల కలశాలను భక్తులకు అందజేయబడ్డాయి.
భక్తులందరు కూడా భక్తిశ్రద్ధలతో కలశాలను తలపై ధరించి కలశయాత్రలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం నుంచి గంగాధర మండపం వరకు, అక్కడి నుంచి నందిగుడి వరకు, నందిగుడి నుంచి మల్లికార్జునసదన్ మీదుగా క్షేత్రపాలకుడైన బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు ఈ కలశయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బయలువీరభద్రస్వామివారికి విశేషపూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం బయలువీరభద్రస్వామి ఆలయం నుంచి గంగాధర మండపం మీదుగా ఆలయప్రాంగణం వరకు కలశయాత్ర కొనసాగించబడింది.కలశయాత్ర అనంతరం శ్రీవృద్ధ మల్లికార్జునస్వామివారికి శాస్త్రోక్తంగా కలశాభిషేకం జరిపించబడింది.ఈ కలశయాత్రలో సుమారు 1000 మంది భక్తులు పాల్గొన్నారు. కలశయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీస్వామి వారి అలంకార దర్శనం, అమ్మవార్ల దర్శనం కల్పించబడింది.

**శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞం :**
కలశయాత్ర తరువాత శివపంచాక్షరీ నామలేఖన యజ్ఞకార్యక్రమం ప్రారంభించబడింది. ఇందులో భక్తులందరు కూడా శివపంచాక్షరీ నామాన్ని లిఖించేందుకు ( వ్రాసేందుకు) వీలుగా శివపంచాక్షరీ పుస్తకాలను, కలములు ( పెన్నులు) దేవస్థానం భక్తులకు అందజేసింది. అనంతరం భక్తులందరు కూడా శివపంచాక్షరీ మంత్రాన్ని వ్రాయడం జరిగింది. ఈ శివపంచాక్షరి పుస్తకాలను శ్రీస్వామిఅమ్మవార్లకు సమర్పించడం జరుగుతుంది.

**ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు :** సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగానే ఈ సాయంకాలం గంగాధర మండపం వద్ద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక వేదిక వద్ద పలు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.
ముందుగా ఈ సాయంత్రం గం. 5.30లకు శ్రీ సత్యంస్వామి మరియు వారి బృందం, వనపర్తి వారిచే శివభజనలు నిర్వహించబడుతాయి. తరువాత గం. 6.30లకు శ్రీ తాతా సందీప్‌శర్మ, రాజమహేంద్రవరం వారిచే ఓంకార ప్రాశస్త్యంపై ప్రవచనం ఏర్పాటు చేయబడింది. అనంతరం రాత్రి గం. 7.30ల నుంచి సుప్రియ బృందం, విజయనగరం వారిచే పేరిణి శివతాండవం ప్రదర్శించబడుతోంది.కాగా ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ సోమనాథ ఆలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాలు మరియు ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాల సందర్భంగా భారత ప్రభుత్వ సాంస్కృతికశాఖ దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరున పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా దేవదాయశాఖ ఉత్తర్వుల మేరకు ఈ రోజు ( 11.05.2026) దేవస్థానం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ ధార్మికచైతన్యానికి, సంప్రదాయ పరిరక్షణకు దేవాలయమే ఆలవాలమన్నారు. అందుకే సమాజానికి దిశానిర్దేశం చేసే వ్యవస్థలో దేవాలయానికి ఎంతో ప్రత్యేకస్థానముందన్నారు. ధర్మం అనేది సమాజాన్ని సక్రమమార్గంలో నడిపిస్తుందన్నారు. ధర్మాచరణ వల్ల పటిష్టమైన సమాజం ఏర్పడుతుందన్నారు.

# ఆధార్ సేవలు దూరం ప్రజలకు భారంగా ప్రయాణాలు

- చిన్న పనికైనా చేవెళ్ల, షాద్‌నగర్‌కు పరుగులు
- వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర అవస్థలు








**షాబాద్// మే 11( ప్రజావాణి):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ఆధార్ నమోదు, మొబైల్ నంబర్ అప్‌డేట్, చిరునామా మార్పు వంటి చిన్న చిన్న పనుల కోసం ప్రజలు తప్పనిసరిగా చేవెళ్ల లేదా షాద్‌నగర్ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు గంటల తరబడి ప్రయాణించి ఆధార్ పనులు చేయించుకోవాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక ఆధార్ అప్‌డేట్ కోసం రోజంతా సమయం, ప్రయాణ ఖర్చు వెచ్చించాల్సి వస్తోందని ప్రజలు మండిపడుతున్నారు.షాబాద్ మండలంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే షాబాద్‌లో ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ప్రజలు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి విరాళాలు అందజేస్తున్న గ్రామస్తులు

- తాళ్ల మల్కాపురంలో ఆధ్యాత్మికత తో విరాజిల్లుతున్న భక్తి భావం
- శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి దాతల భారీ విరాళాలు
- లక్షకు పైగా విరాళం అందజేసిన పలు కుటుంబాలు.. కమిటీ హర్షం



**గరిడేపల్లి ప్రజావాణి మే 11:**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామం ఆధ్యాత్మిక చైతన్యానికి వేదికవుతోంది.గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు భక్తుల సహకారంతో శరవేగంగా సాగుతున్నాయి. స్వామివారి మందిర నిర్మాణం కోసం గ్రామస్తులు, ముఖ్యంగా గౌడ కులస్తులు చూపుతున్న ఉదారత పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. భక్తి తత్పరతతో తమ సంపాదనలో కొంత భాగాన్ని దైవ కార్యానికి కేటాయిస్తూ దాతలు విరాళాల వెల్లువ కురిపిస్తున్నారు.అక్షరాలా లక్షకు పైగా విరాళం అందజేసిన దాతలు ఈ నిర్మాణ క్రతువులో భాగంగా సోమవారం పలువురు దాతలు తమ ఆర్థిక సహకారాన్ని ఆలయ కమిటీకి సమర్పించారు యమగాని కనకయ్య - సాయమ్మ దంపతులతో పాటు వారి కుమారులు సతీష్ భార్య హిందూవెంకటేష్ భార్య ప్రసన్న లు కలిసి రూ. 1,00,116/- విరాళంగా అందజేశారు.పెండెం వెంకయ్య - రామాంజమ్మ దంపతులు మరియు వారి కుమారులు రాంబాబు భార్య శ్రీలత నాగరాజు భార్య సరితలు తమ వంతుగా రూ. 1,00,116/- రూపాయలను అందజేశారు. వట్టికూటి అంజయ్య ధర్మపత్ని శోభారాణి, వట్టికూటి వీరస్వామి భార్య స్వాతి నాగేశ్వరరావు భార్య కవిత లక్ష్మీనారాయణ భార్య మమత 100116 రూపాయలు అందజేశారు వట్టికూటి మదారు - లక్ష్మమ్మ దంపతులు కుమారుడు నాగేంద్రబాబు భార్య త్రివేణి రూ. 52,116/- అందజేశారు.మామిడి సైదయ్య - తిరుమలమ్మ దంపతులు కుమారుడు వెంకటేశ్వర్లు భార్య తిరుపమ్మరూ. 50,116/- విరాళం అందజేశారు ?విరాళాలు అందజేసిన ప్రతి కుటుంబానికి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. "గ్రామంలో ఒక భవ్యమైన ఆలయాన్ని నిర్మించుకోవాలనే సంకల్పానికి గౌడ సోదరులంతా వెన్నుదన్నుగా నిలవడం గొప్ప విషయం. ప్రతి ఒక్కరి సహకారం వల్లనే ఆలయ నిర్మాణం సాధ్యమవుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని విరాళాలు సేకరించి, అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి మరిన్ని విరాళాలు అందించాలనుకునే భక్తులు ఆలయ కమిటీని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య.

- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి మే 11.**ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఇంటర్మీడియట్ విద్యా ప్రణాళిక పై కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిజిటల్ క్లాసులను చైర్మన్ వైనాల రాజు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నంది శిరీష,అలాగే గుండారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి కళాశాలలో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గుండారం కళాశాలలో ప్రతి సంవత్సరం ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. అలాగే లెక్చరర్లు సైతం మంచి బోధన చేస్తేనే ఉత్తమ ర్యాంకులు విద్యార్థులు సాధిస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన బోధన అందించి పెద్దపల్లి జిల్లాలోనే కమాన్ పూర్ కళాశాల ప్రథమ స్థానంలో ఉండేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు,లెక్చరర్లు సిబ్బంది వంశీ,రూప, వసీమ,బాబురావు మధుసూదన్,చిరంజీవి, వినోద,శశికళ,నగేష్, కృష్ణమోహన్,లక్ష్మీ ,లత తదితరులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ


# ప్రతి రైతు పంట మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలి



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి మే 11.:**ప్రతి రైతు పంట మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,జగిత్యాల వ్యవసాయ కల్చరల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.అర్చన అన్నారు.సోమవారం గుండారం రైతువేదికలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల కార్యక్రమంలో భాగ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.జగిత్యాల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త అర్చన మాట్లాడుతూ..వర్షాకాలం సాగుకు రైతులు ఏ విధంగా సిద్ధం కావాలో అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా నేల ఆరోగ్యం, సమగ్ర ఎరువులు యాజమాన్యం గురించి వివరించడం జరిగింది.ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు మాట్లాడుతూ..అవసరం మేరకే రసాయనిక ఎరువులను వినియోగించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ మాట్లాడుతూ.. వినియోగదారుల ఆహారపు అలవాట్లకు అనుకూలమైన సన్న వరి రకాల గురించి, సమగ్ర పంటల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూష,రైతులు నిమ్మతి శ్రీనివాస్,ముదాం కొమురయ్య,బోయిని బాలకృష్ణ,నిమ్మతి రమేష్, బొంపల్లి పోశాలు,పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి: దండే విఠల్



**ప్రజావాణి ప్రతినిధి మే 11:** కొమురంభీమ్ జిల్లా సిర్పూర్ టీ మండలం పారిగాన్ గ్రామంలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక సమానత్వం, విద్యాభివృద్ధి, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ భవనం నిర్మాణం సమాజ అభివృద్ధికి, యువతలో చైతన్యం పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా నిలిచి ప్రజలకు ఉపయోగపడుతుందని దండే విఠల్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 11 :**రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఉప్పరల కేసారం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు మరియు చిన్నపిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక సర్పంచ్ చిందం మహేష్ లబ్ధిదారులకు బాలామృతం,బియ్యం, కందిపప్పు,వంట నూనె, కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు, చిన్నారులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళాశాలలో ప్రజాపాలన కార్యక్రమాలు డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ



**మంథని. మన ప్రజావాణి.** ప్రజా పాలన ప్రగతి నివేదికలో కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ జూనియర్ బాలికలు బాలుర కళాశాలలో పలు కార్యక్రమాలు చేపట్టారు బాలల కళాశాలలో మున్సిపల్ చైర్మన్ ఒ డ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి మూడోవాడు కౌన్సిలర్ రాజు గౌడ్ ఐఎఫ్ఎస్పి మరియు ఐడీపీఎస్ డిజిటల్ బోర్డులను ఆవిష్కరించి వివరించారు బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ ఏడాది విద్యార్థులు సాధించిన మార్కులతో ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ బాలుర ఇన్చార్జి మున్సిపల్ రాజకుమార్ అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# మంథని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కనీస సదుపాయాల కొరత... ఖాతాదారుల అవస్థలు






**ప్రజవాణి//మంథని** మంథని పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకుకు వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలకు సరిపడా కూర్చునే సదుపాయం లేక పలువురు నేలపై కూర్చొని గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకులో తాగునీరు, సరిపడా కుర్చీలు, వేచి ఉండేందుకు అనువైన ప్రదేశం వంటి కనీస వసతులు కల్పించాలని వినియోగదారులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మంథని శాఖలో ఖాతాదారులకు అవసరమైన కనీస సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దళిత యువకుడి హత్య కేసు ఛేదన

- ముగ్గురు నిందితుల అరెస్ట్.
- టాటా జెస్ట్ కారు,మొబైల్ ఫోన్లు స్వాధీనం.
- గోదావరిఖని టూ టౌన్ పోలీసుల చాకచక్యంతో కేసు వేగంగా పరిష్కారం.



**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి మే11:**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని టూ టౌన్ పోలీసులు దళిత యువకుడు జూల వంశీ హత్య కేసును వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని గోదావరిఖని ఎసిపి ఎమ్ రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు తో కలిసి నిందితుల అరెస్ట్ వివరాలు తెలిపారు.ఈ కేసును గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో ఫిర్యాదుదారు సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల శంకరమ్మ,తన కుమారుడు జూల వంశీ ఎస్సీ మాదిగ, 2026.04.29వ తేదీన ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోయాడని 2026.05.01న గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు సీడీఆర్, మొబైల్ కాల్ వివరాలు పరిశీలించగా,ఎ1అలేఖ్య,ఎ2 నీలం నవీన్,ఎ3 బుర్ర భాస్కర్ పై అనుమానం వ్యక్తమైంది. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా,ముగ్గురు కలిసి వంశీని హత్య చేసినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

వివరాల్లోకి వెళితే.......

మృతుడు జూల వంశీ ఎ1. అలేఖ్య పదో తరగతి సమయంలో ప్రేమించుకున్నారు. అనంతరం అలేఖ్య ఎ2,నీలం నవీన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది.అయితే 2025 ఫిబ్రవరిలో జరిగిన పదో తరగతి గెట్ టు గెదర్ కార్యక్రమం అనంతరం వంశీ, అలేఖ్య మొబైల్ నంబర్ తీసుకొని ప్రేమ పేరుతో తరచూ ఫోన్ కాల్స్, మెసేజ్‌లు చేస్తూ వేధింపులకు గురి చేశాడు.అంతేకాకుండా వంశీ మూడు సార్లు అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లి గొడవలకు దిగగా,ఎ2.నీలం నవీన్,ఎ 3.బుర్ర భాస్కర్ అక్కడికి చేరుకొని అతడిని మందలించి పంపించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ విషయాలను అలేఖ్య తన భర్త నవీన్,భాస్కర్‌కు తెలియజేయడంతో ముగ్గురు కలిసి వంశీని హత్య చేయాలని కుట్ర పన్నారు. పథకం ప్రకారం అలేఖ్య, భాస్కర్ ఫోన్ చేసి వంశీని హైదరాబాద్‌కు రప్పించారు. 2026.04.30 తేదీన వంశీ ముందుగా అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లగా, అక్కడి నుండి ముగ్గురు కలిసి భాస్కర్‌కు చెందిన టాటా జెస్ట్ కారులో అతని ఫ్లాట్‌కు వెళ్లారు.అదే సమయంలో నీలం నవీన్ పై అనుమానం రాకుండా ఉండేందుకు తాను డ్యూటీకి వెళ్తున్నానని చెప్పినట్లు విచారణలో వెల్లడైంది.తర్వాత భాస్కర్ తన ఫ్లాట్‌లో వంశీకి మద్యం తాగించి గొడవకు దిగాడు. అనంతరం ముందుగానే సిద్ధం చేసుకున్న కత్తితో వంశీ ఛాతి,మెడ భాగాల్లో విచక్షణారహితంగా పొడవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.హత్య అనంతరం అలేఖ్య ఫోన్ ద్వారా నీలం నవీన్‌కు సమాచారం ఇవ్వగా, నవీన్ అక్కడికి చేరుకొని భాస్కర్‌తో కలిసి గదిలోని రక్తపు ఆనవాళ్లను లైజాల్‌తో శుభ్రపరిచినట్లు వెల్లడైంది. అనంతరం భాస్కర్,నవీన్ కలిసి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లు,మ్యాట్‌లో చుట్టి కారులో ఉంచారు.

తరువాత భాస్కర్ ఒక్కడే టాటా జెస్ట్ కారు నంబర్ TS07UH6753లో మృతదేహాన్ని మంథని మండలం గాడుదులగండి ప్రాంతానికి తీసుకెళ్లి రోడ్డు పక్కనున్న లోయలో పడవేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.నిందితుల వద్ద నుండి ఒక టాటా జెస్ట్ కారు మరియు ఐదు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ప్రజల కోసం చేసే పోరాటాన్ని ఏ కేసు ఆపలేదు...

- దుద్దిళ్ల నీచ చరిత్రను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి.
- 420హామీలు ఎందుకు నెరవేర్చలేదంటే అక్రమ కేసులు.
- నాడు పోలీసులపై దుష్ప్రచారం చేసి నేడు వాడుకుంటున్నరు.
- ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యేపై ఒక్క కేసు ఉందా.
- అధికారంలో ఉన్నప్పుడు దేశద్రోహం కేసు పెట్టించిన ఘనత దుద్దిళ్లదే.
- ఆరు గ్యారెంటీలు.. 420హామీలు నెరవేర్చేదాక మా పోరాటం ఆగదు.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.





**మంథని,మన సమగ్ర ప్రజావాణి మే 11 :**ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల కోసం చేసే పోరాటాన్ని ఈ అప్రజాస్వామికమైన కేసులు అపలేవని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.6 గ్యారెంటీలు,420 హామీలు యూరియా కోసం రైతుల,ప్రజల సమస్యల కోసం ధర్నా,నిరసనలు చేపట్టిన క్రమంలో ప్రతి పక్ష నాయకులు మీద నమోదైన కేసులకు సోమవారం మంథని కోర్టుకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అదికారంలో లేనప్పుడు పోలీసులను అనేక మాటలు అని అనేక విదాలుగా హింసించి దుష్ప్రచారం చేసి వాళ్లనే అదికారంలోకి వచ్చాక ఏ విధంగా వాడుకుంటున్నడో గమనించాలని,తాము 420హామీల సృష్టికర్త దుద్దిళ్ల శ్రీధర్‌ను 420 హామీలు ఎందుకు నెరవేర్చలేదని మహనీయులు మహాత్మాజ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడానికి వెళ్లే మాపై దొంగ కేసులు బనాయించి ప్రజలకు ఇబ్బందికరంగా రోడ్డుకు అడ్డంగా ఉన్నామని, కలహాలు సృష్టించేలా మట్లాడామని ,ఏదో కుట్ర చేయడానికి వచ్చామని ఇద్దరు కానిస్టేబుళ్లలో ఒకే ఫార్మాట్‌లో రాసి కేసులు పెట్టిండ్లని ఆయన వివరించారు.ఆనాడు మంథని ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క కేసు అన్న ఉన్నదా ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎటువంటి కేసులు లేవని,ఆనాడు అదికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలపై తెలంగాణ ఉద్యమంలో దేశద్రోహం కేసులు పెట్టించిన చరిత్ర దుద్దిళ్ల శ్రీధర్‌దేనని ఆయన విమర్శించారు.మాలాంటి వాళ్లు రైతుల కోసం యూరియా బస్తాల కోసం అడిగితే రౌడీషీట్ పెట్టించారని,ఈనాడు మళ్లీ అదే తంతు కొనసాగుతుందన్నారు. ఎప్పుడు మంత్రి సీట్ల కూర్చుంటే అప్పుడు అశాంతి ప్రజలకు ఏమాత్రం మేలు జరుగదని,ఏ అధికారి కూడా స్వతంత్రంగా పని చేయడని ఆయన అన్నారు.ఇక పోలీసులు అయితే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరుగుతున్నారని ఆయన వివరించారు.ప్రభుత్వాలు వస్తుంటయ్ పోతుంటయ్ ఈ విధంగా పోలీసులే కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షంలో ఉండి మాజీ ఎమ్మెల్యేగా ప్రజల కోసం మాట్లాడే హక్కు ఉంటుందనే కనీసం జ్ఞానం లేకపోవడం అవమానకరమన్నారు దుద్దిళ్ల శ్రీధర్‌ను గొప్పగా ఆలోచించుకనే వాళ్లు ఆయన చరిత్రను అర్థం చేసుకోవాలని, దుద్దిళ్ల శ్రీధర్ లోపల చీకటి బయటకు మాత్రం చాలా గొప్పగా కనబడుతడని ఆయన అన్నారు.తనపై బనాయించిన కేసుల ద్వారా ఏం సాధించగలవని మా అంటే నెలకోసారి కోర్టుకు తిప్పుతావని ఆయన అన్నారు.ఉన్నత చదువులు చదవినట్లుగా దానికి అర్థం ఉండాలంటే 420హామీలు నెరవేర్చాలని,6గ్యారెంటీలు 420హామీలు నెరవేర్చేదాకా మా పోరాటం ఆగదని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# మైనర్ బాలికపై హత్యాచారం చేసిన సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

- బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి -
- బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కొరిపెల్లి నిర్మల








**మేడిపల్లి మే 11( మన ప్రజావాణి)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కొరిపెల్లి నిర్మల మాట్లాడుతూ బేటీ బచావో అంటూ దేశవ్యాప్తంగా నినాదాలు ఇచ్చే బీజేపీ, ఇప్పుడు బేటా బచావో విధానాన్ని అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. మైనర్ బాలికపై అత్యాచారం కేసులో పోక్సో చట్టం కింద కేసు నమోదైనప్పటికీ, నిందితుడు సాయి భగీరథ్‌ను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైందన్నారు.చట్టం అందరికీ సమానమైతే అధికార పార్టీల నేతల కుటుంబాలకు మాత్రం ఎందుకు మినహాయింపు ఇస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని,న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బండి సంజయ్,ఇప్పుడు తన కుమారుడిని కాపాడేందుకు అధికారాన్ని ఉపయోగిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు.బేటీ బచావో నినాదాన్ని బేటా బచావోగా మార్చినట్టుగా పరిస్థితి కనిపిస్తోందన్నారు. బాధితురాలి 164 సిఆర్ పిసి స్టేట్మెంట్ ఇప్పటివరకు నమోదు చేయకపోవడం కూడా చట్టపరమైన నిర్లక్ష్యమేనని ఆరోపించారు. రాష్ట్ర డీజీపీ స్థాయి మహిళా అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటి) ఏర్పాటు చేసి, హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు గంటల తరబడి స్వీకరించకపోవడం, ఫిర్యాదును మార్చమని ఒత్తిడి తేవడం,కేసు వెనుక పెద్దలు ఉన్నారని చెప్పడం వంటి ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. న్యాయం కోసం బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ ముందు వేడుకోవాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి సభలో ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించిన తర్వాతే ఫిర్యాదు స్వీకరించడం దురదృష్టకరమన్నారు.పోక్సో చట్టం ప్రకారం మైనర్ బాలిక సమ్మతి చెల్లదని, అయినప్పటికీ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోకుండా బాధితురాలిపైనే కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.బాధిత కుటుంబాన్ని బెదిరించే ప్రయత్నాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య మాట్లాడుతూఈ కేసులో పేట్ బషీరాబాద్ పోలీసుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయన్నారు. నిందితుడికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి,వారి కాల్ డేటాను విచారించాలని కోరారు.అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసంలోని సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకుని నిజాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కేసును మీడియా దృష్టికి రాకుండా దాచిపెట్టే ప్రయత్నాలు జరుగు తున్నాయన్న ఆరోపణలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. హనీ ట్రాప్ పేరుతో అసలు అంశాన్ని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మహిళల భద్రతపై మాట్లాడే నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయ ప్రయోజనాల కోసం కేసును బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయన్నారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, నాయకులు ఆకుల మధుకర్,కందుకూరి ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి,శ్యామల శ్రీనివాస్,పాశం నరేందర్ రెడ్డి,పుల్ల శ్రీనివాస్,బుల్లెట్ శంకర్, నర్సిరెడ్డి,కళ్యాణి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దంపతులు

**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 11 సోమవారం.**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామంలో ఆలయ నిర్మాణ కమిటి గౌడ సంఘం, ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సురమాంబదేవి సమేత శ్రీకంఠమహేశ్వరస్వామి వనం యల్లమ్మ – వనం మైసమ్మ దేవతల ప్రతిష్ఠ వేడుకలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు, గౌడ సంఘం ప్రతినిధులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది.వేదమంత్రాలు,మేళతాళాల మధ్య శాస్త్రోక్తంగా సురమాంబ దేవి సమేత శ్రీ కంఠమహేశ్వరస్వామి వనం యల్లమ్మ – వనం మైసమ్మ దేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొందరు సర్వాయి పాపన్న గౌడ్ అని కూడా అంటారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి



అంచలంచెలుగా ఎదిగి ఒక వీరుడిగా మారారు. పాపన్న గౌడ్ పోరాటాలు అణగారిన వర్గాల ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని నింపాయి .ఆయన ధైర్యసాహసాలు, ప్రజా పోరాటాలు తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందాయని ఆయన అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు.గుడి నిర్మాణమునకు అన్నదానమునకు సహకరించిన దాత పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి–విజయమ్మ గౌడ సంఘ కమిటీ సభ్యులు సాలువ సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, మండల నాయకులు అనగాని నరసింహారావు, ఎస్కే హుస్సేన్, సోషల్





మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, ఏడవవార్డు నెంబర్ లింగం ఎలమంద, మాజీ వార్డు నెంబర్ కొండ కనక ప్రసాద్, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,రేణుబాబు, లింగస్వామి,పగిడి కత్తుల, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో మహిళల భద్రతపై షీటీమ్ అవగాహన సదస్సు

- వేధింపులు,సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్ఐ లావణ్య.





**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి మే 11 :**రామగుండం సీపీ ఆదేశాల మేరకు పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జాగృతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ లావణ్య పాల్గొని మహిళల భద్రత, బాలల రక్షణ,ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతిరోజూ బస్టాండ్లు,ప్రధాన చౌరస్తాలు,జనసమ్మర్ధ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ నిరంతరం పహారా నిర్వహిస్తోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థినులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.అత్యాశకు లోనై సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,లోన్ యాప్‌ల బారిన పడవద్దని సూచించారు.ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నా లేదా బెదిరింపులు ఎదురైనా వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక,స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రజలు సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన మనుబోలు రామారావు తన ఇంటికి వెళ్లే పంచాయతీ రోడ్డుకి ముళ్ళ కంప వేసి ప్రజా రహదారిని అడ్డగించడం గురించి ఫిర్యాదు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం వెంకటాపురం, వంగవీడు, సిరిపురం గ్రామాలకు చెందిన పలు రైతులు పాలవాగు తర్వాత వచ్చు భగవానుల పురం గ్రామం వెళ్ళు స్టేజి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ఎడం ప్రక్కన వరద వెళు ్ళటకు వేసిన పైపులు గత ఏడాది డ్యామేజ్ అయ్యాయని, ఒకవైపు మాత్రమే మళ్ళీ పైపులు వేసారని రెండోవైపు పూడ్చివేసారని దానివల్ల వర్షం పడినప్పుడు నీరు వాగు వైపుకు రావటం లేదని,



పాత పైపులు తీయకపోతే తమకు చాలా నష్టం జరుగుతుందని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి ఈఈ ఆర్ అండ్ బి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పట్టణానికి చెందిన పగిళ్ళ రాము తనకు దివ్యాంగుల కోటాలో మీసేవ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడిఎంకు రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు ఖమ్మం నగరానికి చెందినటువంటి నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి చెందిన పదిమంది దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ రెండవ జాబితాలో పరిశీలించి అర్హత మేరకు మంజూరు





చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**ముదిగొండ ప్రతినిధి మే 11 ప్రజావాణి:** ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చ్ పాస్టర్ నామ పాల్ (శ్రీనివాసరావు – కృష్ణకుమారి ) దంపతుల కుమార్తె శిరీష–మహేష్ ల వివాహ వేడుక మధిరలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహానికి కాంగ్రెస్ పార్టీ అమ్మపేట గ్రామ శాఖ అధ్యక్షులు, మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డేల్లి వీర రాఘవులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి తో పాల్గొన్న వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేల్లి రామారావు(నాగయ్య),ఊటుకూరి సాదు ఊటుకూరి యేసు రత్నం ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఊటుకూరి వీరయ్య మరియు ఈ యొక్క వివాహ కార్యక్రమానికి సాయి మెరిట్ స్కూల్ విద్యాసంస్థల కరస్పరెంట్ కందుల శంకరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ యొక్క వివాహ కార్యక్రమంలో సంఘ నాయకులు విశ్వాసులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఇదిగో సవరించిన, అధికారిక వార్తా కథనం రూపంలో:

- బహుజన కాంట్రాక్టర్ల పొట్ట కొట్టొద్దు
- జీవో 17తో 10 వేల మంది ఉపాధికి గండి
- జీవో 17 రద్దు చేయకపోతే ఆందోళనలు ఉధృతం
- బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష

**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 11 :**రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 17 చిన్న తరహా కాంట్రాక్టర్లకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని, వెంటనే దానిని రద్దు చేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఎంఎస్ఎంఈ ప్రతినిధులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా గురుకుల పాఠశాలలకు నిత్యావసర సరఫరా చేస్తూ నెలకు 10 నుండి 20 వేల రూపాయల ఆదాయంతో జీవనం సాగిస్తున్న వేలాది మంది బహుజన కాంట్రాక్టర్లపై ఈ కొత్త నిబంధనలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 20 నుండి



50 కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ ఉండాలనే నిబంధనతో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు టెండర్లకు అనర్హులవుతున్నారని తెలిపారు.అలాగే, 50 లక్షల నుండి 2 కోట్ల రూపాయల భారీ అడ్వాన్స్ చెల్లించాలని పేర్కొనడం కేవలం బడా కార్పొరేట్ కంపెనీలకే అనుకూలంగా ఉందని ఆమె విమర్శించారు. జీవో 17 కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 వేల మంది చిన్న తరహా కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక కాంట్రాక్టర్ల ప్రయోజనాలను కాపాడాలని ఆమె కోరారు.



లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొలుమూరి శేఖర్, బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెల్లి శంకర్, జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవైన స్వప్న, మీడియా ఇన్‌చార్జి అబ్దుల్ మాలిక్, ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ అలువాల రాజేందర్, బీసీ జేఏసీ నాయకులు బొల్లం భూమేష్, భూమయ్య, శ్రీనివాస్, కన్నం రవి, ప్రసాద్, సంతోష్, శ్రావణ్, రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ సంఘాల నాయకులు, చిన్న తరహా కాంట్రాక్టర్లు హాజరయ్యారు.

# ప్రైవేట్ బడులకు ధీటుగా ముల్కనూర్ సర్కారు బడి..

- రూ.28 లక్షలతో సైన్స్, కంప్యూటర్ హైటెక్ ల్యాబ్‌ల ప్రారంభం
- డిజిటల్ విద్యకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య





**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి), మే 11:**చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు పండుగలా మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన అత్యాధునిక సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య సోమవారం రోజున ఘనంగా ప్రారంభించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధి హామీ (EGS) నిధులతో రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక సైన్స్ ల్యాబ్‌ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే ప్రైమరీ స్కూల్‌లో PMC నిధులతో రూ.14.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి డిజిటల్ విద్యకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ..“సర్కారు బడుల్లో చదివే పేద పిల్లలు కూడా ప్రపంచ స్థాయి విద్యను అందుకోవాలన్నారు.గ్రామీణ విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ రంగాల్లో రాణించేలా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ ల్యాబ్‌లు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయప్రద, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, శారద, వార్డు సభ్యులు పిట్టల తిరుపతి, మహమ్మద్ రజాక్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు పెరుగుతుండటంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, ప్రతి శాఖలోని ఉద్యోగులను సభ్యత్వం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలనిసూచించారు. ప్రతి శాఖకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్ధారించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి స్వయంగా సభ్యత్వం నమోదు



చేసుకోవాలని సూచించారు.అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కనీసం సుమారు వెయ్యి సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, ప్రొహిబిషన్



అండ్ ఎక్సైజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. 200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాల నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాధికారి శారదా





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 11:**పెద్దపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టి-- ఫైబర్ సంస్థ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించనున్న సమ్మర్ క్యాంపును సోమవారం జిల్లా విద్యాధికారి శారదా ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఈవో శారదా మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపులో విద్యార్థులకు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), రోబోటిక్స్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, సీఆర్పీ బాలసాని వెంకటేశం, టి--ఫైబర్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని

● పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కట్కూరి సందీప్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 12**కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వడ్లను తాడిపత్రాలు, టార్పాలిన్ షీట్లు వంటి రక్షణ సామగ్రితో కప్పి వర్షం నుంచి కాపాడుకోవాలని రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కట్కూరి సందీప్ సూచించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. అలాగే రైతుల పరిస్థితిపై నిరంతరం ఆరా తీసి, ప్రతి రైతుకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు."రైతన్నలారా... ఈ ఒక్కరోజు జాగ్రత్తగా ఉండండి. వడ్లను కాపాడుకోవడం అత్యంత అవసరం" అని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా, "రైతే రాజు" అని నినదిస్తున్న ప్రభుత్వాలు ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల పంటను సకాలంలో కొనుగోలు చేసి, మిల్లర్లు లేదా మధ్యవర్తులు కాకుండా రైతుకే న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. రైతు ఎప్పటికీ ఇబ్బందుల్లో ఉండకూడదని, వ్యవస్థలు పూర్తిగా రైతు అనుకూలంగా మారాల్సిన అవసరం ఉందని కట్కూరి సందీప్ అభిప్రాయపడ్డారు.

## అభిచర్ల లో ఘోర రోడ్డు ప్రమాదం









**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే11** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం అభిచర్ల గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పంద్రాజుపల్లి గ్రామం నుండి చింతూరు వెళ్తున్న క్రమంలో ఒకే బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు చింతూరు నుండి కూనవరం వైపు కాంకర్ లోడ్ వస్తున్న ట్రాక్టర్ ట్రక్ ను వేగంగా వెళ్ళి డీ కొట్టడంతో ఘటన స్థలంలోనే పంద్రాజుపల్లి గ్రామానికి చెందిన వంజం లక్ష్మణ్ (24), ముల్లూరు గ్రామానికి చెందిన పద్దం.కార్తీక్ (25), మృతి చెందారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అభిచర్ల గ్రామానికి చెందిన శ్యామల భీమేశ్వరావు ను 108 లో కూనవరం జఁజ కి తరలించగా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించడం జరిగిందని వైద్యులు వెల్లడించారు. ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు కూనవరం పోలీసులు..

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

● శ్రీమతి ఎర్నేని కుసుమ, చైర్ పర్సన్, మున్సిపాలిటీ కోదాడ.



**కోదాడ మే 11,ప్రజావాణి :**విద్యార్థులు వేసవి సెలవులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఏర్పాటు చేసిన "వేసవి శిక్షణ శిబిరాన్ని" సద్వినియోగం చేసుకోవాలని కోదాడ పురపాలక సంఘం చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ కోరారు. సోమవారనాడు కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. మే నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు 15 రోజులు పాటు, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు , డ్రాయింగ్, నృత్యం, ఇండోర్ గేమ్స్ చెస్, క్యారమ్స్, క్రాఫ్ట్ మరియు వ్యక్తిత్వ వికాసం అంశాల పట్ల నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణా శిబిరానికి హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం కూడా అందించడం జరుగుతుందన్నారు. చదువుతోపాటు వివిధ రంగాలలో రాణించటానికి వేసవి శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, 13వ వార్డు కౌన్సిలర్ మోడే గురువమ్మ సైది బాబు, ఉపాధ్యాయులు ఎస్ కె. ఖాజామీయా, యోగ మాస్టర్ శ్రీనివాసు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**బెజ్జంకి, మే 11(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శంకుద స్థాపనలు చేశారు. బెజ్జంకి మండలంలోని కస్తూరిబా పాఠశాల లో రూ.60 లక్షల నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో రూ.6 లక్షలతో పాఠశాల వంటగది నిర్మాణ పనులు, రూ.25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యంగా విద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ,ప్రజలకు అవసరమైన సదుపాయాలను దశలవారీగా కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకానిలో మొక్కజొన్నలను వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలి

● బిఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్
● జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేత

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో గత 45 రోజులుగా కాటాలు వేసి కల్లాల వద్దనే ఉన్న మొక్కజొన్నలు లారీలు, గోదాముల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సొసైటీ అధికారులు రోజుకు కేవలం 200 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతుల పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందన్నారు.ఈ సమస్యపై



స్పందిస్తూ చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మండలంలోని రైతుల పరిస్థితి దారుణంగా మారిందని,కాటాలు వేసి 45 రోజులు దాటినా మొక్కజొన్నలను గోదాములకు తరలించలేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివరించారు.లారీలు అందుబాటులో లేకపోవడంతో పాటు, లారీ కాంట్రాక్టరు కృత్రిమ కొరత సృష్టించి రైతుల నుంచి క్వింటాకు రూ.100 నుంచి రూ.120 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం,అధికార యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, బొడ్డు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి...

● వివిధ ప్రాంతాల ప్రజల నుండి 75 అర్జీల స్వీకరణ.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 11**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 75 అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 47, జిల్లా పంచాయతీ 8 , పంచాయతీరాజ్ 3 , ఎస్సీ డెవలప్మెంట్ 3 , గ్రామీణ అభివృద్ధి శాఖ 2 , విద్యాశాఖ 2 , ఉపాధి కల్పన 2 , మున్సిపాలిటీ 2 హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ , సర్వే ల్యాండ్స్ , మైన్స్ , ఫిషరీస్ , వ్యవసాయ , జిల్లా సంక్షేమ



శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తూ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని , కొన్ని శాఖలు ఉద్యోగుల వివరాలు అందజెయ లేదని , అట్టి శాఖల ఉద్యోగుల వివరాలను అందజేయాలన్నారు. తదుపరి జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగ వంతం చేయాలని , ట్యాబ్ ఎంట్రీలు



ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగు నీరు , టెంట్ తదితర మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి...

● అధికారులకు సూచించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 11:**జనగణన-2027 తొలి దశలో భాగంగా నిర్వహిస్తున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు సూచించారు. సోమవారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో జరుగు తున్న హౌస్ లిస్టింగ్ గణన ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్లో ప్రతి ఇంటిని తప్పనిసరిగా కవర్ చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క కుటుంబం లేదా గృహం గణనలో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాల ప్రకారం ఎన్నుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలను ఖచ్చితంగా నమోదు



చేయాలని తెలిపారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన పరిధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని , ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. గణనలో నమోదు చేసే వివరాలు




భవిష్యత్తు ప్రణాళికలు,అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గణన ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుక్కల దాడితో ఆవు మృతి ప్రజల్లో ప్రాణభయం

● ప్రజలు భయంతో బతుకుతుంటే అధికారులు మాత్రం మౌనంగా
● రామన్నపల్లిలో వీధి కుక్కలు కోతుల బెడదపై ప్రజల ఆగ్రహం

**జమ్మికుంట మే 11 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని రామన్నపల్లి పరిధిలో వీధి కుక్కలు, కోతుల బెడద రోజురోజుకు పెరుగుతున్న ప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లోనే కాకుండా పగటి సమయంలో కూడా వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వాపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది అని తెలిపారు.ఇటీవల మేడిపల్లి రవీందర్కు చెందిన ఆవు వీధి కుక్కల దాడికి గురై రేబిస్ బారినపడి మృతి చెందడంతో సుమారు రూ.20 వేల వరకు నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో రామన్నపల్లి ప్రజల్లో మరింత భయాందోళనలు నెలకొన్నాయి.ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని





స్థానికులు మండిపడుతున్నారు. ప్రజలు కట్టే పన్నుల డబ్బులతో జీతాలు తీసుకుంటూ ప్రజల భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.అదే సమయం లో చదువుకున్న ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా,పనితీరు లేని అసమర్థులను కొనసాగించడం కంటే నిజాయితీగా పనిచేసే వారికి అవకాశం కల్పిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రామన్నపల్లి ప్రాంతంలో వీధి కుక్కలు, కోతుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# బండి సంజయ్ ను బర్తరఫ్ చేయాలి

● తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి)మే11** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం కేంద్రంలో మాట్లాడుతూ బాధ్యతయుమైన పదవిలో ఉండి బాధితులకు మద్దతుగా నిలబడాల్సిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాధిత కుటుంబాన్ని బెదిరించడం అత్యంత దుర్మార్గం అలా చేయమని ఏ ధర్మం చెప్పిందని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ మండిపడ్డారు అధికార దుర్వినియోగానికి పాల్పడిన సంజయ్ తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు సోమవారం మర్రిగూడలో పల్లె రవి కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు భగీరథ ఒక మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఫిర్యాదు చేసినప్పటికీ మూడు నెలలుగా కేసు నమోదు చేయలేదని అన్నారు తమ గోడు చెప్పుకునేందుకు బాధిత కుటుంబం ఇంటికి వచ్చిన వారిని సంజయ్ బెదిరించారని పేర్కొన్నారు సెక్షన్ 164 కింద వెంటనే మెజిస్ట్రేట్ ముందు బాధితుల స్టేట్ మెంట్ రికార్డు చేయాలని ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదైన భగీరథ ను తక్షణమే అరెస్టు చేయాలని పల్ల రవి కుమార్ డిమాండ్ చేశారు సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ పందుల యాదయ్య మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్ యరగండ్లపల్లి సర్పంచ్ సంతోష్ యాదవ్ వట్టిపల్లి మాజీ సర్పంచ్ యడ్ల శ్రీరాములు బీసీ నాయకులు పాలకూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ

మంగళవారం ,
మే 12, 2026



# విద్యారంగా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి)మే11** నల్లగొండ జిల్లా నకరికల్లు నియోజకవర్గం కట్టంగూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవం సందర్భంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లానకిరేకల్ నియోజకవర్గం కట్టంగూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 40.50 లక్షల రూపాయల పీఎం శ్రీ పాఠశాల నిధుల ద్వారా నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను మరియు ల్యాబ్‌ను ప్రారంభించారు అలాగే కేజీవీబీ పాఠశాలలో 38.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ సెప్టిక్ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో దేశంలోనే గొప్ప మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ఒకే ప్రాంగణంలో 1650 మంది విద్యార్థులు చదివేలా అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ మధ్యాహ్న రాత్రి భోజనం క్రీడా మైదానాలు వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం సంవత్సరానికి రూ.50 వేల వరకు ఖర్చు చేస్తోందన్నారు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూఎంత ఎదిగినా విద్య మాత్రమే శాశ్వతంగా ఉంటుందని విద్యార్థులు చదువుతో పాటు తమ





ప్రతిభను పెంపొందించుకోవాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది, ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను మంజూరు చేసిందన్నారు ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులు డ్రాయింగ్ సింగింగ్ సెల్ఫ్ డిఫెన్స్ కంప్యూటర్ శిక్షణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆర్ట్స్ & క్రాఫ్ట్స్ సైన్స్ క్రీడలు వంటి తమకు ఇష్టమైన అంశాల్లో శిక్షణ పొందాలని కోరారు. జిల్లాలోని కేజీవీబీలు పీఎం శ్రీ పాఠశాలలు జడ్పీ పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అన్ని పాఠశాలలను మరింత మెరుగైన సౌకర్యాలతో సిద్ధం చేస్తామని తెలిపారుఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో నల్గొండ జిల్లా 98.47 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో పదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తహసిల్దార్ పుష్పలత ఎంఈఓ అంజయ్య ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ ఏఈ వెంకట నరసయ్య సర్పంచ్ శ్యామల శేఖర్ మాజీ జెడ్పిటిసి మాదా యాదగిరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 11:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 4వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన దుబాకి స్వప్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆప్యాయంగా అభినందించి , పట్టు బట్టలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు , కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# టెస్లా స్కూల్లో టీచర్ పోస్టుల భర్తీ... మే 14న ఇంటర్వ్యూలు.

**నేరేడుచర్ల (ప్రజావాణి):**నేరేడుచర్ల స్థానిక టెస్లా స్కూల్లో టీచర్ పోస్టుల భర్తీకి రిక్రూట్మెంట్ నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సతీష్ తెలిపారు అర్హత కలిగిన అభ్యర్థుల కోసం 14.5 2026వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు పాఠశాల కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.




# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం

**ప్రజావాణి మే 11,సూర్యాపేట :**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 4 వ రోజు సోమవారం వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా శతఘటా భిషేకం నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హటరీమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో ఈనెల 12 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు





తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు పబ్బా ప్రకాశరావు,పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని,సాయి కృష్ణ,పురం నాగరాజు, నాతాల కృష్ణారెడ్డి, దంతాల కొండల నాయుడు, కక్కిరేణీ పద్మ,కోటగిరి రమేష్,పల్లవి, పద్మజ,తోట లక్ష్మి,నాగలక్ష్మి, మద్దేకుంట్ల లావణ్య, సతీష్, అన్నపూర్ణ, అరుణ, కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిలో భాగంగా ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనుల పరిశీలన..

- ఎంపీడీవో సిలార్ సాహెబ్.



**తిరుమలాయపాలెం, ప్రజావాణి. :**తిరుమలాయ పాలెం మండలంలోని తెట్టెలపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనిలో భాగంగా చేపడుతున్న ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనులను ఎంపీడీవో సిలార్ సాహెబ్ పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, నిర్వహణ తీరును అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గ్రామ సర్పంచ్ చిర్రా నర్సమ్మ , ఉపాధి హామీ సిబ్బంది, ఏపీఓ నరసింహారావు పనిస్థలాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు సర్పంచ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.పనులు పారదర్శకంగా నిర్వహించి కూలీలకు తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో అధికారులకు సూచించారు. కూలీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ గ్రామ సర్పంచ్ చిర్రా నరసమ్మ ఏపీఓ నరసింహారావు, టెక్నికల్ అసిస్టెంట్ రమాదేవి గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజపేట మండలంలో ప్రభుత్వ విప్ సుడిగాలి పర్యటన...

- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 11:**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్య క్రమాలకు స్థానిక ప్రజా ప్రతి నిధులు , అధికారులు , పార్టీ నాయకులు , గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజ రయ్యారు. మొదటగా మండల కేంద్రంలోని పురాతన శివాలయాన్ని సందర్శించిన బీర్ల అయిలయ్య అక్కడ నిర్మించ నున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా అన్ని వసతులతో ఈ ఫంక్షన్ హాల్‌ను నిర్మించ నున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాత వరణం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం పుట్ట హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆలయాల భద్రత , పరిశుభ్రత , భక్తులకు మెరు గైన సౌకర్యాల కల్పనలో భాగంగానే ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ భవనం , అదనపు గదిని ప్రారంభించారు. విజ్ఞాన ఆధారిత విద్యను ప్రోత్స హించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదు పాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే పెరుగు తున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన అదనపు పాఠశాల భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా భ్యాసంపై ఆరా తీశారు. అనంతరం 99 రోజుల ప్రజాపాలన-









ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత సమ్మర్ క్యాప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించేందుకు విద్యార్థులు , యువత మరియు ప్రజలకు ఈ సమ్మర్ క్యాప్‌లు ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రజల సంక్షేమం , ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీర్ల అయిలయ్య రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి , విద్యా రంగ అభివృద్ధి , ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు , మండల అధికారులు , ఉపాధ్యాయులు , ఆలయ కమిటీ సభ్యులు , పార్టీ నాయకులు , కార్యకర్తలు, విద్యార్థులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్య జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.







**చిత్తూరు మే 11 ప్రజావాణి:** చిత్తూరు స్థానిక పట్టణ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వీధి కొంగారెడ్డిపల్లి, చిత్తూరు నందు విద్య జూనియర్ కళాశాలల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పాసైన విద్యార్థుల నుంచి ఇంటర్మీడియట్ సీటు పొందుటకు దరఖాస్తు చేసుకోవచ్చని విద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన, (జూనియర్ మరియు సీనియర్) విద్యార్థులతో ఎవరికి సాధ్యం కానటువంటి (70%-80% పైన) ప్రతిభతో ఉత్తీర్ణత సాధించి న విద్యాసంస్థ మా విద్య జూనియర్ కళాశాల అని తెలిపారు. అనంతరం కళాశాల అందించు కోర్సులు MPC,. BIPC,. MEC,. CEC,. ఒకేషనల్ కోర్సులు LM&D,. CSE,. MPHW,. గ్రూపులు కలవని ప్రవేశం పొందుటకు విద్య జూనియర్ కళాశాల లో సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ ను 6300287189, 7075586300, సంప్రదించాలని ఆయన కోరారు.

# కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన


- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్


**జమ్మికుంట మే 11( ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడిన సందర్భంగా నమోదైన ఫోక్సో కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి తో కుమ్మక్కైన బండి సంజయ్ ఎన్నో విషయాలలో నీతులు మాట్లాడిన బండి సంజయ్ తన కొడుకును కాపాడే విషయంలో మైనర్ బాలికకు అన్యాయం చేస్తూ మహిళ సమాజాన్ని కించపరుస్తూ కేంద్ర సహాయ మంత్రి స్థానంలో ఉండి సమాజానికి ఏం సూచన చేస్తున్నారు అంటూ మండి పడిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ బండి సంజయ్ వెంటనే రాజీనామా చేసి తన కొడుకును ఫోక్సో కేసులో నిందితులకు ఏ శిక్ష పడుతుందో ఆ శిక్ష పడేలా సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కోలుగురి సురేష్, పొనగంటి రాము, చింతల శ్రీనివాస్ పి ఎ సి ఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,మంద రాజేష్, పోల్సనీ వేణుగోపాల్ రావు,భిక్షపతి, శివశంకర్,శివ నాయకులుశ్రీనివాస్.రాముసందీప్,నదీశ్ తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్పటింబర్ డిపో ను ప్రారంభించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ చైర్మన్ జావిద్





**జమ్మికుంట మే 11 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో చంద్రగిరి విజయలక్ష్మి శ్రీనివాస్ అయ్యప్ప టింబర్ డిపో ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ మంద రాజేష్ కౌన్సిలర్ చందా రాజు కౌన్సిలర్ దిడ్డి రాము కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ కౌన్సిలర్ కోలుగురి సురేష్ కౌన్సిలర్ కూతడి తిరుపతిప్రతాప్ రెడ్డిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మిత్రుడి కుటుంబానికి అండగా జడ్పీఎస్ఎస్ పూర్వ విద్యార్థులు

- రూ. 16,500 ఆర్థిక సాయం అందజేత
- చిన్ననాటి మిత్రుడి మృతిపై సంతాపం



**చెన్నారావుపేట మే 11 (ప్రజావాణి):** కష్టకాలంలో ఉన్న మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన అమ్మ చిరంజీవి ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందారు. చెన్నారావుపేటలోని జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిరంజీవితో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు, ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సోమవారం చిరంజీవి దశదిన కర్మ సందర్భంగా గ్రామానికి చేరుకున్న మిత్రులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిరంజీవి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చదువుకున్న మిత్రులందరూ కలిసి సేకరించిన రూ. 16,500 నగదును చిరంజీవి పిల్లలైన సంజయ్, అక్షయలకు అందజేశారు. చిన్ననాటి మిత్రుడి మృతి తమను ఎంతో కలిచివేసిందని, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి మధుకర్, పొన్నం రాజు, ఏ. రాజు, మెరుగు రాజ్‌కుమార్, చాపర్తి రాజు, సాదు రాజు, కె. రమేష్, ఎండీ.షన్ను, గొట్టె రమేష్, ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**రాయికల్; మే 11 (ప్రజావాణి):** విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సోమవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుండి17 వరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. కాగా విద్యార్థులు వేసవి సెలవుల్లో ఇంటి వద్ద సెల్ ఫోన్లకు అలవాటు పడకుండా వారి సృజనాత్మకత,నైపుణ్యాలను అభివృద్ధి చేసే లక్ష్యంగా ఈనెల 11 నుండి 25 వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో డ్రాయింగ్,చెస్,స్టోరీ టెల్లింగ్,యోగ,ధ్యానం, అల్లికలు, క్విజ్, కంప్యూటర్,భాష ఉత్సవాల శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం,శారీరక వికాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఏపిసి చైర్మన్ వనిత,కళాశాల ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య,ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనతోనే అభివృద్ధికి మార్గం ఏఎస్ఓ రవళి

- చెన్నారావుపేటలో ప్రారంభమైన ఇంటింటి సర్వే
- మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి గణన సహకరించాలని కోరిన ఏ ఎస్ ఓ రవళి



**చెన్నారావుపేట మే11 (ప్రజావాణి):** దేశ భవిష్యత్తు ప్రణాళికలకు పునాది అయిన జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మండల అధికారి ఏఎస్ఓ రవళి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కట్టయ్య పల్లెలో జనగణన ఇంటింటి సర్వేను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి నుండి జూన్ 9 వ తేది వరకు నెల రోజులపాటు ఈ సర్వే కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మౌలిక సదుపాయాల కల్పనలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని ఏఎస్ఓ రవళి పేర్కొన్నారు. ఎనీమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి నివాస సమాచారం కుటుంబ వివరాలను సేకరిస్తారని ప్రజలు ఎటువంటి సంకోచం లేకుండా ఖచ్చితమైన వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పోలేపల్లి రవి, కౌకొండ రజిని, ఎనిమరేటర్లు పూజారి సురేందర్ గౌడ్, ఇండ్ల సూరయ్య, పూదోట అనిల్, దస్రు రాజేందర్, సత్య పూర్ణిమ, మర్రి రాజు, వీరస్వామి, ఆశా వర్కర్ వసుమతి, గ్రామపంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027 విజయవంతానికి కృషి చేయాలి.





**కొండాపూర్ 11 (ప్రజావాణి) :** తహశీల్దార్ కార్యాలయంలో మండల సూపర్వైజర్ల సమావేశం కొండాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో జనగణన (CENSUS)-2027 కార్యక్రమం నిర్వహణపై మండల సూపర్వైజర్లతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ అశోక్, ASO లావణ్య, ఫీల్డ్ ట్రైనర్ ప్రవీణ్ పాల్గొని జనగణన ప్రక్రియ నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు, మార్గదర్శక నియమాలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జనగణన కార్యక్రమాన్ని క్రమబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సూపర్వైజర్లు తమ పరిధిలో ఎన్యూమరేటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనగణన దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులు పేర్కొన్నారు.

# పి ఓ డబ్ల్యు ఏపీ రాష్ట్ర 9వ మహాసభలను విజయవంతం చేయండి..

- ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం పిలుపు ..

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద మహాసభల పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ ప్రగతిశీల మహిళా సంఘం పీ ఓ డబ్ల్యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయండని ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం పిలుపునిచ్చింది. సోమవారం బొడ్డపాడు గ్రామంలోని అమరవీరుల స్మారక భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బొడ్డపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా టి వి డబ్ల్యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. ఈశ్వరమ్మ , పి కుసుమలు మాట్లాడుతూ



దేశంలో మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలు, గృహ హింస, మూఢనమ్మకాలు, వివక్ష, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై మహిళలు ఐక్య పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ, ఉపాధి, విద్య, ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. మహిళా హక్కుల సాధన, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రగతిశీల మహిళా సంఘం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా మరింత బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు రాష్ట్ర మహాసభలు దోహదపడతాయని పేర్కొన్నారు. 2026 మే 23, 24 తేదీలలో గుంటూరులో జరగనున్న ప్రగతిశీల మహిళా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని వారు కోరారు. మహిళలు, విద్యార్థినులు, యువతులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు బతకల ఈశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ తో పాటు జిల్లా కోశాధికారి బర్ల జానకమ్మ, జిల్లా కమిటీ సభ్యులు రజిని, లత, ఢిల్లీశ్వరి, స్థానిక మహిళా సంఘ సభ్యులు మోహినమ్మ, వసంత, కుమారి, మహాలక్ష్మి, పద్మ తదితరులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న, వరి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మధ్య దళారీ వ్యవస్థను అరికట్టి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి..బండారి ఐలయ్య.

**తిరుమలాయపాలెం, ప్రజావాణి.:** రైతులు పండించిన మొక్కజొన్న, వరి ధాన్యానికి గిట్టుబాటు మద్దతు ధర కల్పించి, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జిల్లాలో మొక్కజొన్న పంటకు సరైన ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ ఆ ధరకు కొనుగోళ్లు జరగకపోవడంతో రైతులు మధ్యవర్తుల చేతిలో దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి నేరుగా పంట కొనుగోలు చేయాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు




విషయంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని విమర్శించారు. తేమ శాతం పేరుతో ధాన్యాన్ని తిరస్కరించడం, తూకాల్లో అవకతవకలు, చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ పంటను తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి గరిష్టంగా 48 గంటల్లోపు చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. తేమ శాతం ప్రమాణాలను పారదర్శకంగా అమలు చేయడంతో పాటు తూకం ప్రక్రియను డిజిటల్ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. అలాగే గోదాముల కొరత, రవాణా సమస్యల వల్ల రైతులు పంట నిల్వ చేయలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామ స్థాయిలో నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మొక్కజొన్న, వరి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బండారి ఐలయ్య హెచ్చరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్, జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి, సురేష్, ప్రకాష్, కాశీం, మోహన్‌రావు, జానకి, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, అచ్చ ఉప్పలయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, వీవీ రావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిష్పక్ష విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

- బండి సంజయ్ కుమారుడు భగీరత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్ట్ఇంకా ఎందుకు చెయ్యలేదు
- పి ఏ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కౌన్సిలర్లు
- మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు

**జమ్మికుంట మే 11 (ప్రజావాణి):** ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి ఒక న్యాయమాపోక్సో కేసులో నిష్పక్ష విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు బండి సంజయ్ కుమారుడు భగీరత్ పై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ప్రశ్నించారుజమ్మికుంట లో వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి



సంజయ్ రాష్ట్ర హోమ్ శాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డి కుమ్మక్కై కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారుమైనర్ బాలికకు న్యాయం చేయకుండాబండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమాఅనిప్రశ్నించారుజరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలని, రేవంత్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని బాధిత



కుటుంబానికి న్యాయం చేయాలని, లేని యెడల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని స్పష్టం చేశారు

ఈ సమావేశంలో పీ ఏ సీ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి రాము,బచ్చు మాధవి-శివ శంకర్,మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ పొడేటి రామస్వామిమద్ది సంపత్.వెంకటేశ్, జానీ శ్రీధర్.రుస్తువార్డ్ అధ్యక్షులుమల్లికార్జున్,సందీప్,సలీం తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో విద్యా వారోత్సవాలకు శ్రీకారం...

- విద్యతో పాటు విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 11:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమ వారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో నేడు ఘనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అనేక పాఠశాలలలో నూతన తరగతి గదులు , టాయిలెట్లు , వంటగదులు మొదలగు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు , విద్యార్థులకు వేసవి శిబిరాలు ప్రారంభం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజాపేట పాఠశాలలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యచే అదనపు తరగతి గదులు , సైన్స్ ల్యాబ్ ప్రారంభించడం జరిగినది. ఇందులో అతిథులుగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , విద్యాశాఖ మౌలిక వసతులు ఇంజనీరింగ్ విభాగము డి.ఈ. శివ కుమార్ , రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ పాల్గొన్నారు. జిల్లాలోని కస్తూరిబా




గాంధీ బాలికల విద్యాలయాలలో , కేజీబీవీ వలిగొండ , తుర్కపల్లి , బొమ్మలరామారం , పోచంపల్లి భువనగిరి మండలాలలో నాబార్డ్ ద్వారా మంజూరు చేయబడిన అనేక అభివృద్ధి పనులు ఆయా గ్రామాల సర్పంచులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న బాలురు బాలికల టాయిలెట్లు మూత్రశాలలు , వంట గదిలో అనేక పాఠశాలలలో పనులు ప్రారంభించుకున్నాం. భువనగిరి మండలం ఆకు తోట బావి తండా నందు మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి , జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ గ్రామ సర్పంచ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తుర్కపల్లి మండలం బచ్చలిగూడ ప్రాథమిక పాఠశాలలో నూతన టాయిలెట్ , వంటగది చౌటుప్పల్ మండల్ కుంట్ల గూడెం ఉన్నత పాఠశాలలో వంటగది , నారాయణపురం మండలం గుజ్జ , కంకణాల గూడెం పాఠశాలలో, రామన్న పేట మండలం బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో , అడ్డ గూడూరు మండలం రేపాక (డి) పాఠశాల నందు టాయిలెట్లు , వంట గదులు ఆయా మండల విద్యాధికారులు , సర్పంచ్ లు ప్రారంభించారు. జిల్లాలోని 17 పి.ఎం.శ్రీ ఉన్నత పాఠశాలల్లో వేసవి శిబిరాలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారులు , సెక్టోరియల్ అధికారులు , ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com


# జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన సర్పంచ్ దార సురేష్

- ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ని ఇల్లంతకుంట మండల తహసిల్దార్ భాస్కరరావు

**జమ్మికుంట మే 11 (ప్రజావాణి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట లో పాఠశాల విద్య ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మే 11 నుండి మే 17, 2026 వరకు విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడంజరిగిందిఇందులో భాగంగా మొదటి రోజు అనగా మే 11 రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట లో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ని గ్రామ సర్పంచ్ దార సురేష్ ప్రారంభించడం జరిగిందిపీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంపు ని ఇల్లంతకుంట మండల తహసిల్దార్ భాస్కరరావు ప్రారంభించడంజరిగినది ఇల్లందకుంటలోని భవిత కేంద్రాన్ని మండల తహసిల్దార్ భాస్కర్ తో పాటు గ్రామ సర్పంచ్ దార సురేష్ ప్రారంభించడం జరిగినదిఇల్లందకుంట గ్రామ సర్పంచ్ ధార సురేష్ మాట్లాడుతూ ఈ యొక్క సమ్మర్ క్యాంపులో కూచిపూడి నృత్యము సంగీతము చిత్రలేఖనము ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ ఆటలు విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసే విధంగా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నింటినీ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ వేసవి సెలవులను



చక్కగా వినియోగించుకొని వారి యొక్క మానసిక స్థాయిని మెరుగుపరచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి కోరడం జరిగినదిప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ ఇల్లందకుంట మండల తహసిల్దార్ భాస్కరరావు ఇల్లందకుంట మండల విద్యాధికారి కె. రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీమ్ ఉపాధ్యాయులు కే. జయప్రకాష్ సిహెచ్ వేణు కే





సత్యనారాయణ కే. శంకర్ ఏ సురేష్ సిహెచ్.రామకృష్ణ జి అన్నపూర్ణ యం .సమ్మిరెడ్డి సిహెచ్. కౌసల్య ఎం. ఐలయ్య జె. రాధికా రాణి డి. ఉమాదేవి యు. లక్ష్మణాచారి డి.పరమేష్ వనిత ఎం స్రవంతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా సాగుతున్న జనగణన

- పాల్గొన్న సూపర్ వైజర్ బాలాజీ రావు,పంచాయతీ సిబ్బంది



**చెన్నారావుపేట మే 11 ప్రజావాణి:** మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన సెన్సస్ జనగణన కార్యక్రమం సోమవారం ముమ్మరంగా కొనసాగింది. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ వివరాలను నమోదు చేసే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెన్సస్ సూపర్ వైజర్ పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కాగా గణాంకాలను సేకరిస్తున్నామని, ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించి సరైన సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖలీల్ మహ్మద్,జిపిఓ అశోక్ పాల్గొని క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.?గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు ఎం.రమేష్, వేద ప్రకాష్, ఓం ప్రకాష్, కొమురయ్య, సంధ్యారాణి, అశోక్ తదితరులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాజు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని మహిళ మృతి





**జమ్మికుంట మే 11 ప్రజావాణి:** జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని ఓ మహిళ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన విషాదాన్ని కలిగించింది. ప్రభుత్వ రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల ఓ మహిళ తేది 09-05-2026 రోజున జమ్మికుంట రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ హాల్ ప్రవేశ ద్వారం వద్ద స్పృహ తప్పి పడిఉండగా, విధుల్లో ఉన్న చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది ఆమెను జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఎం జి ఎం హాస్పిటల్ వరంగల్‌కు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ తేది 10-05-2026 రోజున ఆమె మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.మృతురాలు బ్లూ కలర్ డిజైన్ గల హాఫ్ ప్యాంట్, పింక్-బ్లూ-పసుపు రంగుల డిజైన్ గల టాప్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేదా వ్యక్తిగత వస్తువులు లభించలేదు. మృతురాలితో పాటు సుమారు 4 సంవత్సరాల వయస్సు గల బాలుడు ఉండగా, అతడిని అధికారులు చైల్డ్ హోమ్‌కు తరలించారు.మృతదేహాన్ని ఎం జి ఎం హాస్పిటల్ వరంగల్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈ ఘటనపై ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి, రామగుండం దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలి గురించి ఎవరికైనా సమాచారం తెలిసినచో 9949304574, 8712658604 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



# అక్రం ప్లాస్టిక్ అమ్మకాలు అడ్డగా నిలిచిన పలాస జంట పట్టణాలు

- కొందరు రాజస్తాన్ వాసులు కు సహాయము చేస్తున్న స్తానిక వర్తకులు
- పలాస మున్సిపాలిటీ లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధము అమలు చేయాలి..
- మున్సిపాలిటీ లో 20 మీటింగులు. పెట్టాను ..
- నిదేదిత ప్లాస్టిక్ అమ్మకాలు ఆగడం లేదు.
- మీరు ఎన్ని కథనాలు రాసిన ఇక్కడ అక్రమ ప్లాస్టిక్ నిషేధము అమలు.కావడము లేదు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా పలాస జంట పట్టణాల్లో నీ నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కొత్తగా వచ్చిన కమీషనర్ శ్రీనివాస్ ఇక్కడ ప్లాస్టిక్ నిషేధము అమలు చేస్తానని అన్నారు. అంతే అక్రమ ప్లాస్టిక్ గౌడన్లు తనిఖీలు చేసి అక్రమ ప్లాస్టిక్ ను సీజ్ చేశారట . ఇక అంతే పలాస లో అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు అగు తాయని అందరూ అనుకున్న ఆశలు ఆవిరి కావడం జరిగింది.ఎందరు ఎన్ని కథనాలు రాసిన ఇక్కడ


ప్రజావాణి | 10

పలాస జంట పట్టణాల్లో ప్లాస్టిక్ నిషేధము నీరుగారి పోతుంది

నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు ఆగడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో అక్రమ ప్లాస్టిక్ నిషేధము అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు..






# అమ్మ చిరంజీవి కుటుంబానికి అండగా కాంగ్రెస్ శ్రేణులు

- రూ. 1,04,000 ఆర్థిక సాయం అందజేత

**చెన్నారావుపేట మే 11 (ప్రజావాణి):** మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన అమీనాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అమ్మ చిరంజీవి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మానవత్వంతో ఆదుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు.. మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి రూ.1,04,000 లక్షా నాలుగు వేల రూపాయలు నగదుతో పాటు క్వింటాల్ బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు.?ఈ సందర్భంగా సిద్ధన రమేష్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడిన



కార్యకర్తలకు ఆపద కాలంలో అండగా నిలవడం తమ బాధ్యతని పేర్కొన్నారు. చిరంజీవి అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబానికి ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ ఉదారతలో మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ రూ. 15,000, సర్పంచ్ కంది కృష్ణ చైతన్య రెడ్డి రూ. 5,000,మాదారాపు చరణ్ కుమార్ రూ. 5,000, బుడిగండ రవీందర్ రూ. 5,000,సిద్ధన సురేష్ రూ. 6,500, శ్యామ్ రూ. 5,000, తోపనగడ్డ సర్పంచ్ బాలు నాయక్ రూ. 5,000, మంద యాకయ్య గౌడ్ 100 కేజీల బియ్యంతో పాటు పలువురు నాయకులు, సర్పంచ్‌లు, అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తమ వంతు సహాయాన్ని అందించారు.?అమీనాబాద్ గ్రామ సర్పంచ్ దార రంజిత్, ఉపసర్పంచ్ బండి హరీష్,గ్రామ కమిటీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాధితులకు భరోసానిచ్చారు. క్లిష్ట సమయంలో స్పందించి సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ చిరంజీవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుసంగి ఉన్నత పాఠశాలలో విద్యా వారోత్సవాలు

- ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన భాగంగా విద్యా వారోత్సవాలను ప్రారంభించారు



**టేక్మాల్ మే 11 (మన ప్రజావాణి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్య వారోత్సవాలను పురస్కరించుకుని ఈ రోజు కుసంగి పీఎం శ్రీ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చెసిన ఉచిత సమ్మర్ క్యాంపును కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్,మండల విద్యాధికారి సుజాత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నవదన కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో ఉన్న తెలివితేటలను,నైపుణ్యతను పెంచడానికి ఈ యొక్క సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.సమ్మర్ క్యాంపులో అందరూ విద్యార్థులు చేరవచ్చని ఇండోర్ గేమ్స్ ఔట్ డోర్ గేమ్స్ వంటి ఎన్నో రకాల గేమ్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి ఒక్క విద్యార్థికి ఉచితంగా అల్పాహారం,స్నాక్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన గురించి ప్రత్యేకంగా చర్చించి ప్రణాళికలు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రమేష్,గ్రామ ఉప సర్పంచ్ సుబ్బారావు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సావిత్రి,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు కుంట దుర్గయ్య,పత్తిగారి అనిల్ గౌడ్,కాదులూరి వెంకట్ గౌడ్, పీరని చంద్రకళ,గ్రామ పెద్దలు అంజయ్య,రామకృష్ణ రెడ్డి,అడివయ్య,పేరట్ల మొగులయ్య, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో విద్యా వారోత్సవ ప్రారంభ సంబరాలు

**మన ప్రజావాణి మే 11సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి బి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా నేటి నుండి 17వ తేదీ వరకు జరిగే విద్యా వారోత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు.తారా కళాశాలలో ఇప్పటివరకు ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో విజయవంతంగా జాబ్ మేళా తో పాటు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు.అదే విధంగా విద్యా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా మొదటి రోజు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో అవగాహన ఒప్పందాన్ని చేసుకోవడం జరిగిందని తెలిపారు అవగాహన ఒప్పందంలో భాగంగా వచ్చే మూడు సంవత్సరాలలో కళాశాలను ప్లాస్టిక్ రహిత కళాశాలగా తీర్చిదిద్దుతామని, బిస్లరీ ఇంటర్నేషనల్



లిమిటెడ్ వారి సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలతో రీసైకిల్ చేసి ఎటువంటి పరికరాలను తయారు చేయవచ్చు వాలంటీర్లకు నేర్పడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలలో నూతనంగా నిర్మించిన బీకాం (బిఎస్ఎఫ్ఐ మరియు హెచ్ఆర్) విభాగాలకు సంబంధించి ఆరు క్లాస్ రూములను ఇనాగరేట్ చేయడం జరిగిందని తెలిపినారు. అదే విధంగా ఈరోజు లాల్ బహదూర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న విద్యా వారోత్స వాల కార్యక్రమానికి కళాశాల నుండి 150 మంది విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా వెళ్లడం జరిగిందని తెలిపారు కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఇటువంటి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల ,డాక్టర్ జగదీశ్వర్ ,కామర్స్ విభాగ అధిపతి జ్యోతి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రత్న ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, వివిధ శాఖల అధిపతులు, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయండి

- నర్సంపేటలో భారీ ర్యాలీ, బహిరంగ సభ
- ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ పిలుపు

**చెన్నారావుపేట మే 11 ప్రజావాణి :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యు) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంగళవారం సాయంత్రం 4 గంటలకు నర్సంపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని, అనంతరం సిటిజన్ క్లబ్‌లో బహిరంగ సభ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ కేంద్ర, రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు.ఐక్య ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారుల ఆట-పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఈ సభలో పలువురు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఓంకార్ పోరాట పటిమను కొనియాడనున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలు, పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ఈ ముగింపు సభను జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు.



# రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటిన కృష్ణవేణి విద్యార్థులు

**రాయికల్;మే 11 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఈనెల 9,10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో 10,11,12 సంవత్సరాల పాయింట్ ఫైట్ విభాగంలో బి.రుత్విక్ గోల్డ్ మెడల్, ఎం.హర్షవర్ధన్ బ్రాంజ్ మెడల్ సాధించగా 13,14,15 సంవత్సరాల పాయింట్ ఫైట్ విభాగంలో ఆర్.అక్షయ్ గోల్డ్ మెడల్, జి.మనోజ్,పి.కృష్ణ సిల్వర్ మెడల్ సాధించారు.ఈ విద్యార్థులు జూన్ 17న మధ్యప్రదేశ్, ఒడిస్సా లో జరిగే జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు,ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కోచ్ సంతోష్,ఉపాధ్యాయ బృందం,పలువురు అభినందించారు.



# ఇందిరమ్మ ఇంటితో పేద కుటుంబంలో కొత్త వెలుగులు



**బెజ్జంకి, మే 11 (ప్రజావాణి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన మాతంగి సంతోష్‌కు మంజూరైన నూతన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రల జానకి రాజు, ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైడిపల్లి శంకర్, పులి శ్రీనివాస్, బొమ్మరవేణి సంతోష్, గర్రెపల్లి అంజయ్య, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, సొల్లు బాలయ్య, తడకపల్లి పవన్, న్యాలం శారద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందానికి అరుదైన గౌరవం



**గరిడేపల్లి ప్రజావాణి మే 11** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అరుదైన గౌరవం పొందింది. నిన్న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో బీజేపీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నా కార్యక్రమంలో నరేంద్ర మోదీ ర్యాలీతో వస్తున్న క్రమంలో సతీష్ మ్యూజిక్ బృందం కళకారులు కళ్ళు చెదిరే విన్యాసాలు చేస్తున్న క్రమంలో మోదీ తమ ఫేస్ బుక్ అకౌంట్ లో డప్పు దరువుతో విన్యాసం చేసే ఫొటోను చేర్చుకోవడం సంతోషంకరంగా ఉందని సతీష్ బృందం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో మా ప్రతిభను సమస్త ప్రజానీకానికి తెలియజేసేలా చక్కని అవకాశం కల్పించిన గడ్డం హిమగిరి కీ బృందం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డప్పు కళాకారులూ అభినందనలు తెలియజేశారు. హుజుర్నగర్ నియోజకవర్గం నుండి దాదాపు 150 మంది కళాకారులూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంగిరేణిగూడెంలో గ్రామపంచాయితీ కోసం భూమి పూజ కార్యక్రమం



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని గంగిరేణి గూడెం గ్రామంలో కొత్త గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి మరింత వేగం వస్తుందని ఆశిస్తున్నాము. కార్యక్రమానికి హాజరైన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మాన గ్రామ అభివృద్ధికి అందరం కలిసి ముందుకు వెళ్లాలి అని నిర్ణయం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో, ఎం పి ఓ, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ సర్పంచ్ కత్తుల కుమారస్వామి ఉప సర్పంచ్ బానోతు సుమన్ వార్డు మెంబర్లు పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శనం కుమారస్వామి మాజీ సర్పంచ్ పోతు కృష్ణమూర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పోతు సునీల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గ్రామ పెద్దలు యువకులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హనుమాన్ మరియు శ్రీరామ నామంతో మారు మ్రోగిన జల్లి

- జల్లి ఆంజనేయ స్వామి మాల వేసిన భక్తుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న జల్లి గ్రామస్తులు.



**చెన్నారావుపేట మే 11ప్రజావాణి:** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామములో సోమవారం నాడు ఆంజనేయ స్వామి మాల ధారణ వేసిన భక్తులు ఇరుముడి కట్టుకొని ఆంజనేయస్వామి దర్శనానికి వెళుతున్న కార్యక్రమంలో జల్లి గ్రామస్తులు మరియు స్వామి మాల వేసిన భక్తుల బందు గణాలతో ఆంజనేయస్వామి ప్రాంగణంలో భారీ ఎత్తున భజనలు పూజ కార్యక్రమాలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని ఇరుముడులను తలపై పెట్టుకొని గ్రామ వీధుల గుండా శ్రీ హనుమాన్ మరియు రామనామ సంకీర్తనలతో మారుమోగిన జల్లి గ్రామం. ఈ కార్యక్రమంలో కాటకుమారస్వామి, నూనె భాస్కర్, చిలుకూరి వీరస్వామి, జక్క రవి, ఇండ్ల సునీల్, మంచాల భాస్కర్ ,సామంతుల మోహన్, యాట శరత్, మంద శ్రీకాంత్, కుడిది సాంబయ్య గ్రామ ఉపసర్పంచ్ మెరుగు బాబు మరియు జల్లి గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# శాయంపేట మండల రైతులకు పోలీసు వారి సూచనలు ఎస్సై జక్కుల పరమేశ్వర్



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని ఆయా గ్రామాల వారికి పోలీసులు ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున రైతులు పంట వ్యర్థాలు, గడ్డి మొక్కజొన్న చొప్ప మొదలైనవి కాలపెట్టవద్దని అలాగే రహదారులపై ధాన్యాన్ని అరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని శాయంపేట ఎస్సై పరమేశ్వర్ మండల ప్రజలను హెచ్చరించినారు. రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసిన, పంట వ్యర్థలను తగులబెట్టడం వల్ల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలకు తెలియజేసినారు

# హుజురాబాద్ కు ట్రామా కేర్ సెంటర్ మంజూరు

- ప్రణవ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి

**జమ్మికుంట మే 11 (ప్రజావాణి):** హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ప్రత్యేక విభాగం ఏర్పడబోతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ట్రామా సెంటర్ రహదారి వెంబడి ప్రమాదాలు జరిగినప్పుడు త్వరితగతిన స్పందించి క్షతగాత్రులను తక్షణ చికిత్స అందించడానికి ఉపయోగపడుతుందని, వరంగల్, కరీంనగర్ ప్రధాన పట్టణాలకు మధ్యన హుజూరాబాద్ ఉండడం వల్ల ఈ సెంటర్ రావడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహాతో ఇటీవల పలుమార్లు చర్చించగా వారు సానుకూలంగా





స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలో వైద్య రంగంలో అనేక నూతన మార్పులు తీసుకొచ్చి పేదలకు సరైన సమయంలో వైద్య సేవలు అందిస్తున్నామని ప్రణవ్ పేర్కొన్నారు.

# ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఘరానా మోసాలు

- షాబాద్ మండలంలో ఫీజుల దోపిడి
- పట్టించుకోని అధికారులు
- పేదోడి జేబుకు చిల్లు

**షాబాద్ మే 11( ప్రజావాణి):** షాబాద్ మండలంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు "ఇంటర్నేషనల్ స్కూల్" అనే పేరుతో తల్లిదండ్రులను ఆకర్షిస్తూ భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, ఇంగ్లీష్ మాధ్యమం పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నట్లు పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు, రవాణా ఛార్జీలు పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. "ఇంటర్నేషనల్" అనే పేరును ఉపయోగించి ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు చూపిస్తున్నప్పటకీ, చాలా పాఠశాలల్లో ఆ స్థాయికి తగిన సౌకర్యాలు లేవని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రతి విద్యా సంవత్సర ఆరంభంలో ఫీజుల పేరుతో కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి పడుతోందని, పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోతున్నారు. అయినప్పటికీ సంబంధిత






విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి




వ్యక్తమవుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి షాబాద్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజు నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్య సేవగా ఉండాలి గానీ వ్యాపారంగా మారకూడదని వారు కోరుతున్నారు.

# మాతృమూర్తి తో కలిసి మాతృ దినోత్సవం వేడుకలు

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**జమ్మికుంట మే 11 (ప్రజావాణి):** అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్. జిల్లా అధ్యక్షులునర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తన మాతృమూర్తి డ్యాగల రమణమ్మ తో కలిసి మాతృ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారం ఘనంగా జరుపుకనే మాతృ దినోత్సవాన్ని (మదర్స్ డే) ను పురస్కరించుకుని ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మా అమ్మ డ్యాగల రమణమ్మ ని నా నివాసంలో తల్లి సమానులైన వారిని ఆహ్వానించి అమ్మను శాలువాతో సత్కరించుకుని కేకు కట్ చేయించిన అనంతరం అందరి సమక్షంలో దంపతులము అమ్మ ఆశీస్సులు తీసుకుని



అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ అన్నారు అనంతరం మాతృ సమానులైన దూదిమట్ల కొమురమ్మ దూదిమట్ల వీరలక్ష్మి ఎంగళ సరోజన ఎద్దు కొంరుమల్లమ్మ లను అమ్మ చేతుల మీదుగా శాలువాలతో సన్మానం చేయడం జరిగిందని తెలిపారు




# మాతృమూర్తి తో కలిసి మాతృ దినోత్సవం వేడుకలు

- ఇండ్ల గణన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జన గణన -- 2027 లో భాగంగా తొలి దశ ప్రక్రియ అయిన "ఇండ్ల గణన" కార్యక్రమం జిల్లాలో మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎన్యుమరేటర్లు ప్రతి గృహానికి వచ్చి కుటుంబ వివరాలను సేకరిస్తాం"ని తెలిపారు. ప్రజలు పూర్తి సరైన సమాచారాన్ని అందించి ఇండ్ల గణన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఇప్పటికే పొందుతున్న ప్రభుత్వ పథకాలు కోల్పోతామనే అపోహలు అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తెలియజేసే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సేకరించిన సమాచారం భారత దేశ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలందరూ తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి ఇండ్ల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# సీఐ సుధాకర్ రెడ్డికి బీజేపీ నేత లాడే శివ సన్మానం

**ప్రజావాణి శాయంపేట ద:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సుధాకర్ రెడ్డిని సోమవారం బీజేపీ నాయకుడు లాడే శివ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ డిప్యూటీ సీఎం ఆదేశాలతో అమ్మపేటకు బస్సు సౌకర్యం



**ముదిగొండ ప్రతినిధి మే 11 ప్రజావాణి:** తెలంగాణ డిప్యూటీ సీఎం చొరవతో మధిర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి మరియు అమ్మపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డెల్లి వీర రాఘవులు తో కలిసి ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ తో చర్చించగా, గంధసిరి నుండి అమ్మపేట, వల్లాపురం, మత్కేపల్లి గ్రామాల మీదుగా ఖమ్మం కు వెళ్లే విధంగా బస్సు సౌకర్యం కల్పించేందుకు అంగీకారం జరిగినది. ఈ బస్సు సౌకర్యం ఖమ్మం నుండి ఉదయం 7:15 గంటలకు మరియు మధ్యాహ్నం 03:40 నీ" సమయం నిర్ణయించినారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న కల నేటితో నెరవేరినందుకు ఆయా గ్రామాల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, ఈ బస్సు సౌకర్యం కల్పించినందుకు గంధసిరి మరియు అమ్మపేట, వల్లాపురం గ్రామాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కాగా వల్లపురం గ్రామంలో రోడ్లు, భవనాలశాఖ వారి పనులు జరుగుతున్న కారణంగా గంధసిరి నుండి వల్లాపురం మల్లికార్జున స్వామి దేవాలయం విధిగా మత్కేపల్లి, పందిళ్ళపల్లి మీదుగా ఖమ్మం సర్వీస్ వెళ్తుంది. నెల రోజుల తర్వాత అమ్మపేట, వల్లాపురం మీదుగా సర్వీస్ కొనసాగుతుంది. ఇది దానిని ఆయా గ్రామాల ప్రజలకు తెలియపరచడం అయినది.

# జీవిత బీమా పై ప్రజలకు అవగాహన కల్పించాలి.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 11:** జీవిత బీమా పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి అని గోదావరిఖని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మల్లెతుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ సేల్స్ ఆఫీసర్ కు మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అనుకోకుండా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అటువంటి అప్పుడు కుటుంబ పెద్ద కోల్పోతే వారికి దిక్కు ఇన్సూరెన్స్ అవుతుందని అన్నారు. జీవిత బీమా కుటుంబానికి ధీమాగా ఉంటుందని అటువంటి అప్పుడు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి పాలసీలు చేయాలని కోరారు. అవగాహన లేక చాలామంది పాలసీలు చేసుకోవడం లేదని అటువంటి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారి చేత పాలసీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివో కొట్టే భూమయ్య పటేల్, సిబ్బంది మణికంఠ పాల్గొన్నారు.

# గోల్డెన్ డకౌట్లలో ముందు వరుసలో కోహ్లీ



ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఆడిన తొలి బంతికే కోహ్లీ పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో రాజ్ బవా క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. దీంతో విరాట్ కోహ్లీ నిరాశగా పెవిలియన్ బాట పట్టాడు. ఐపీఎల్ చరిత్రలో కోహ్లీకి ఇది 12 డకౌట్ కాగా.. 8వ గోల్డెన్ డకౌట్ కావడం గమనార్హం. ఇక ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు గోల్డెన్ డకౌట్ అయిన జాబితాలో కోహ్లీ మూడవ స్థానంలో నిలిచాడు. ఇక ఈ జాబితాలో రషీద్ ఖాన్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడు 12 సార్లు గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తరువాత గ్లెన్ మాక్స్‌వెల్ ఉన్నాడు. అతడు 10 సార్లు గోల్డెన్ డకౌట్ అయ్యాడు.అయితే 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్లు కావడం ఇది రెండో సారి మాత్రమే. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లోనూ కోహ్లీ రెండు బంతులకు డకౌట్ అయ్యాడు. అంతకముందు 2022 ఐపీఎల్ సీజన్‌లో లక్నో, సన్ రైజర్స్ పై వరుస మ్యాచ్‌ల్లో కోహ్లీ డకౌట్లు అయ్యాడు.

# ఊర్విల్ పటేల్ అరుదైన రికార్డు

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక అద్భుతం చోటుచేసుకుంది. చెన్నై సూపర్ సింగ్స్ యువ ఆటగాడు ఊర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. నేడు చెన్నై వేదికగా లక్నో సూపర్ జయంట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. దీంతో సురేష్ రైనా పేరిట ఉన్న పదేళ్ల రికార్డును సమం చేశాడు. రైనా 2014లో పంజాబ్ మీదనే 13 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఇప్పుడు ఊర్విల్ అదే ఘనత సాధించడం విశేషం. మైదానం నలుమూలలా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన అభిమానులు ఆశ్చర్యంలో మునిగిపోయారు. పవర్ ప్లే సమయంలోనే ఊర్విల్ తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. గ్రౌండ్‌లో ప్రతి బంతిని బౌండరీకి పంపుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన అద్భుతమైన హిట్టింగ్ తో



స్టేడియం మొత్తం హోరెత్తిపోయేలా చేశాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరుచుకుపడ్డాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 8 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. పవర్ ప్లే ముగియకముందే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేలంలో తక్కువ ధరకు అమ్ముడైన ఈ ఆటగాడు ఇప్పుడు సంచలనంగా మారాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు.గతంలో సురేష్ రైనా 2014లో పంజాబ్ మీదనే కేవలం 13 బంతుల్లో యాభై పరుగులు చేశాడు. దశాబ్ద కాలంగా ఆ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. ఇప్పుడు ఊర్విల్ పటేల్ రైనాతో కలిసి ఉమ్మడి రికార్డును నెలకొల్పాడు. ఐపీఎల్ లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన రికార్డు యశస్వి జైస్వాల్ (13 బంతులు) పేరిట ఉంది. కెఎల్ రాహుల్ 14 బంతుల్లో ఈ ఘనత సాధించాడు.

# భువనేశ్వర్ అరుదైన ఘనత



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్ భువనేశ్వర్ కుమార్ అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ముంబైతో ఆదివారం రాత్రి జరిగిన సీజన్ 54వ మ్యాచ్‌లో భువీ అదరగొట్టాడు. తద్వారా 19 ఏళ్ల టోర్నీ చరిత్రలో కేవలం రెండోసారి మాత్రమే నమోదైన ఒక అద్భుతమైన రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. భువీ కేవలం రికార్డు మాత్రమే కాదు, ఎన్నటికీ చెరిగిపోని ఫీట్ లిఖించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో 6 సార్లు 3 వికెట్ల హాల్ సాధించిన రెండో బౌలర్‌గా ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ నిలిచాడు. అంతకుముందు ఈ ఘనతను 2021లో హర్షల్ పటేల్ మొదటిసారి సాధించాడు. అయితే హర్షల్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం భువీకి ఉంది. ఎందుకంటే ఆర్‌సీబీ ముంబైపై తన 11వ లీగ్ మ్యాచ్ ఆడింది. జట్టు మరో 3 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో భువీ కేవలం ఒక్కసారి 3 వికెట్ల హాల్ సాధిస్తే హర్షల్ పటేల్ రికార్డును బద్దలు కొట్టవచ్చు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో భువీ 4 ఓవర్లలో కేవలం 23 పరుగులు మాత్రమే ఇవ్వగా, ఎకానమీ 5.80గా ఉంది. ముంబైతో మ్యాచులో 4 వికెట్లు తీయడం ద్వారా భువీ పర్పుల్ క్యాప్‌ను మరోసారి అందుకున్నాడు. భువీ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లలోని 11 ఇన్నింగ్స్‌ల్లో 15.28 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన 4/23గా ఉంది. ఆయన ఎకానమీ 7.46గా ఉంది. భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే.. ఇప్పటివరకు భువీ టోర్నీలో 201 మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌లలోని 201 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్‌లో 26.17 సగటుతో 219 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో అత్యుత్తమ ప్రదర్శన 5/19గా ఉంది. భువీ ఇప్పటికే 2 సార్లు 5 వికెట్ల హాల్ సాధించగా.. ఆయన ఎకానమీ 7.67గా ఉంది. భువనేశ్వర్ 2011 నుండి ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం రాయ్‌పూర్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై, తెలుగు స్టార్ తిలక్ వర్మ (57) అర్ధశతకంతో నిర్ణీత ఓవర్లలో 166 పరుగులు చేసింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 4 వికెట్లతో రాణించి 'పర్పుల్ క్యాప్' కైవసం చేసుకున్నాడు.

# ముంబై ఇండియన్స్‌కు హార్దిక్ పాండ్యా గుడ్ బై..



ముంబై ఇండియన్స్‌లో ఏం జరుగుతోంది.. కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిజంగానే గాయపడ్డాడా.. లేదా కావాలనే గత రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడా.. మేనేజ్‌మెంట్‌తో విభేదాల రావడంతో టీమ్‌ను వీడాలని నిర్ణయించుకున్నాడా.. ఈ ప్రశ్నలకు బలాన్ని చేకూర్చేలా ముంబై ఇండియన్స్ అకౌంట్‌ను అన్‌ఫాలో చేసి.. కొన్ని గంటల తర్వాత మళ్లీ ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది. తన సోషల్ మీడియా ఖాతాల్లో ముంబై ఇండియన్స్‌కు చెందిన పోస్టులను మొత్తం డిలీట్ చేశాడు. గత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ముంబై.. ఈసారి దారుణమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో కింది నుంచి రెండోస్థానంలో ఉంది. ఆడిన 11 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు మాత్రమే సాధించింది. ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది. మొదటి మ్యాచ్‌ను విజయంతో ఆరంభించినా.. ఆ తరువాత టీమ్ పూర్తిగా గాడి తప్పింది. రోహిత్ శర్మ గాయం కారణంగా నాలుగు మ్యాచ్‌లు దూరం కావడం.. బుమ్రా వికెట్లు తీయకపోవడం.. సూర్యకుమార్ యాదవ్ పూర్ ఫామ్‌లో ఉండడం.. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలో పాండ్యా విఫలమవ్వడం.. జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ సీజన్‌లో పాండ్యా మూడు మ్యాచ్‌ల్లో ఆడలేదు. పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో పాండ్యాపై వార్తలు మొదలయ్యాయి. వచ్చే సీజన్‌కు పాండ్యా మరో జట్టులోకి వెళతాడని ప్రచారం మొదలుపెట్టారు. తన మాజీ టీమ్ గుజరాత్ టైటాన్స్‌లోకి మళ్లీ వెళ్లిపోతాడని రూమర్లు అంటూ స్టార్ చేశారు. హెడ్ ఆశిష్ నెహ్రాకు కాల్ చేసి.. 'నెహ్రా.. జీ నేను వచ్చేస్తున్నా..' అన్నాడని ట్రోల్స్ చేస్తున్నారు. హార్దిక్ పాండ్యా గాయంపై ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే కీలకమైన అప్‌డేట్ ఇచ్చారు. పాండ్యా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతున్నాడని.. వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడని వెల్లడించారు. అతని ఫిట్‌నెస్ విషయంలో జట్టు యాజమాన్యం ఎలాంటి రిస్క్ తీసుకోవాలనుకోలేదని.. అందుకే ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌కు అతనికి విశ్రాంతినిచ్చినట్లు తెలిపారు. అతని పరిస్థితిని బట్టి వచ్చే మ్యాచ్‌కు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



# కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్: కృనాల్ పాండ్యా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీపై ఆ జట్టు ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ ఆల్‌టైమ్ గ్రేట్ ప్లేయర్ అని కొనియాడాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 2 వికెట్లతో స్టన్నింగ్ విక్టరీ అందుకుంది.కృనాల్ పాండ్యా(46 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 73) అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ ఆర్‌సీబీని కృనాల్ ఆదుకున్నాడు.ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న కృనాల్ పాండ్యా గతేడాది కూడా ఈ తరహా మ్యాచ్ ఒకటి ఆడినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ మ్యాచ్‌లో తనకు అండగా విరాట్ కోహ్లీ ఉన్నాడని గుర్తు చేసుకున్నాడు. టీమిండియాకు ఆడటమే తన లక్ష్యమని, అందుకోసం తీవ్రంగా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చాడు.' గతేడాది కూడా మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు మేం 25 పరుగులకే 3 వికెట్లు కోల్పోయాం.

అప్పుడు కూడా నేనే బ్యాటింగ్‌కు వచ్చాను. కానీ ఆ మ్యాచ్‌లో నా ముందు ఒక 'GOAT' నిలబడి ఉన్నాడు. అతని పేరే విరాట్ కోహ్లీ. విరాట్ కోహ్లీ మరో ఎండ్‌లో ఉన్నప్పుడు పనులు చాలా సులువు అవుతాయి. అతను మైదానంలోకి తీసుకువచ్చే ఆరా, శక్తి మరేదానితోనూ సరితూగవు.

# ఒత్తిడి మా వరుస ఓటములకు కారణం



**పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**

సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించకపోవడం తమ వరుస ఓటములకు కారణమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఐపీఎల్ వంటి టోర్నీల్లో ఓటములు సహజమని, కానీ ఎంత త్వరగా పుంజుకుంటామనేదే ముఖ్యమని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. టాస్ సందర్భంగా మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. ధర్మశాల పిచ్ ఎలా ఉంటుందో ఆడే వరకు తెలియదన్నాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. ఈ వికెట్ మీద ఆడితే తప్ప ఇది ఎలా స్పందిస్తుందో నాకు తెలియదు. కాబట్టి ఏ పరిస్థితి ఎదురైనా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. వ్యక్తిగతంగా.. పాయింట్స్ టేబుల్ గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు.ఈ సీజన్ అంతా మనం పాటిస్తున్న చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి. మనపై మనకు నమ్మకం ఉండాలి. ప్రతీ ఆటగాడు మ్యాచ్‌లు గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. గత రెండు మ్యాచ్‌ల్లో మా జట్టులో లోపించింది ఏంటంటే.. సొంత ప్రతిభను నమ్మకపోవడం, ఒత్తిడిని అధిగమించలేకపోవడం. ఈ టోర్నీలో ఎత్తుపల్లాలు సహజం. కానీ మనం ఎంత త్వరగా పుంజుకుని అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామన్నదే ముఖ్యం. లాకీ ఫెర్గూసన్‌కు చిన్న గాయం కావడంతో అతని స్థానంలో బెన్ ద్వార్షుయిస్ జట్టులోకి వచ్చాడు.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. టాస్ గెలిచిన అక్షర్ పటేల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ కండిషన్స్ గురించి తెలుసుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. మాకు ప్రస్తుతం కలిసి వస్తున్న ఏకైక విషయం టాస్ గెలవడం. 12 మ్యాచ్‌ల్లో 9 సార్లు టాస్ గెలిచాం. ప్రస్తుతం మా పరిస్థితి చాలా క్లిష్టంగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో కీలక సమయాల్లో మేం వెనుకంజలో నిలిచాం. అలాగని మేం మరీ దారుణమైన క్రికెట్ ఆడలేదు.ప్లే ఆఫ్స్ చేరడానికి మాకు అవకాశాలు ఉన్నాయి. కానీ మేం దాని గురించి ఆలోచించడం లేదు. మా ఆటను మేం ఆడాలనుకుంటున్నాం. ఇతరులపై ఆధారపడకుండా.. మాదైన శైలిలో క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. ఫలితం ఏదైనా సరే ఒక జట్టుగా స్వీకరిస్తాం. గెలిచినప్పుడు మేం ఎంజాయ్ చేస్తం. ధర్మశాలలో ఇది హై-స్కోరింగ్ గ్రౌండ్. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు స్వింగ్ లభిస్తుంది. మేం మొదట బౌలింగ్ చేస్తే పిచ్ ఎలా ఉంటుందో ఒక అవగాహన వస్తుంది.

# ప్రియాన్ష్ ఆర్యపరుగుల విధ్వంసం



ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా పంజాబ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే, ప్రియాన్ష్ ఆర్య రూపంలో తన నిర్ణయం ఎంత తప్పో అతనికి వెంటనే అర్థమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన ఆర్య, తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం ఆరు ఓవర్ల లోపే ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని చిన్నాభిన్నం చేశాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రియాన్ష్ ఆర్య ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో పవర్ ప్లే (తొలి 6 ఓవర్లు) ముగియకముందే అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన భారతీయ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ 4 సార్లు ఈ ఘనత సాధించి అగ్రస్థానంలో ఉండగా, ప్రియాన్ష్ 3 సార్లతో రెండో స్థానంలో నిలిచాడు.మ్యాచ్ ఆరంభమైన మొదటి బంతికే సిక్సర్ కొట్టడం ప్రియాన్ష్‌కు ఇది కొత్తేమీ కాదు. 2025 సీజన్‌లో ఖలీల్ అహ్మద్ బౌలింగ్‌లో తొలి బంతిని స్టాండ్స్‌కు పంపిన ఆర్య, ఇప్పుడు స్టార్క్ బౌలింగ్‌లోనూ అదే పునరావృతం చేశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధికంగా 4 సార్లు సిక్సర్లు బాదిన రికార్డు యశస్వి జైస్వాల్ పేరిట ఉండగా, ప్రియాన్ష్ ఆర్య ఇప్పటికే 3 సార్లు ఈ ఫీట్ సాధించి అతనికి చేరువయ్యాడు. గత సీజన్‌లో పంజాబ్ జట్టు ఫైనల్ వరకు వెళ్లడంలో ప్రియాన్ష్ ఆర్య కీలక పాత్ర పోషించాడు. ఈ ఏడాది కూడా ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌తో కలిసి అతను అందిస్తున్న ఆరంభాలు జట్టును పట్టికలో అగ్రస్థానానికి చేరుస్తున్నాయి. కేవలం వేగంగా ఆడటమే కాకుండా, నిలకడగా పరుగులు సాధిస్తూ పంజాబ్ కింగ్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఈ ఎడమచేతివాటం బ్యాటర్ నిజం చేస్తున్నాడు.

# ది లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్



తమిళనాడు ముఖ్యమంత్రిగా నటుడు విజయ్ ప్రమాణస్వీకారం చేయగా, ఈ కార్యక్రమానికి ఆయన రూమర్డ్ గర్ల్‌ఫ్రెండ్, నటి త్రిష కృష్ణన్ హాజరవడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నిన్న చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ వేడుక తర్వాత త్రిష సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన తన ఫొటోలను షేర్ చేస్తూ, "ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది" అని క్యాప్షన్ ఇచ్చారు. ఈ క్యాప్షన్ వారిద్దరి మధ్య ఉన్న సంబంధంపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూర్చింది.

వేడుక కోసం త్రిష సీఫామ్-గ్రీన్ రంగు చీరలో, బంగారు వర్ణం మోటిఫ్స్ ఉన్న బ్లౌజ్‌తో సంప్రదాయబద్ధంగా ముస్తాబయ్యారు. తలలో తెల్లటి గజ్రా, ఎరుపు రాళ్లతో కూడిన ఆభరణాలతో ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. కాగా, విజయ్, త్రిష తమిళ చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన జోడీలలో ఒకటి. గతంలో 'గిల్లీ', 'తిరుపాచ్చి', 'ఆతి', 'కురువి', ఇటీవల వచ్చిన 'లియో' వంటి చిత్రాల్లో కలిసి నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తోందని సోషల్ మీడియాలో ఊహాగానాలు వస్తున్నప్పటికీ, ఇద్దరూ ఎప్పుడూ స్పందించలేదు. విజయ్ విడాకుల పిటిషన్‌కు సంబంధించిన వార్తలు బయటకు వచ్చిన తర్వాత ఈ వదంతులు మరింత ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తున్న చారిత్రక ఘట్టానికి త్రిష హాజరుకావడం, ఆ తర్వాత ఇప్పుడు ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.



# మోదీని కలిశా.. నా జన్మ ధన్యమైంది

## : తనికెళ్ల భరణి ఎమోషనల్ పోస్ట్

ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ప్రధాని నరేంద్ర మోదీపై తనకున్న అభిమానాన్ని చాటుతూ చేసిన ఓ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మోదీలో తనకు రాముడు, కృష్ణుడు వంటి మహనీయులు కనిపిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.


ఈ సందర్భంగా భరణి తన పోస్టులో "నేను రాముణ్ణి చూడలేదు, కృష్ణుణ్ణి చూడలేదు, ఆదిశంకరుల్ని చూడలేదు, వివేకానందుణ్ణి చూడలేదు. అంటే చూడలేము కూడా. కానీ, వాళ్లందరి అంశలతో ఉన్న మోదీ గారిని చూశాను, ముట్టుకున్నాను, చేతిని ముద్దెట్టుకున్నాను. నా జన్మ ధన్యం" అని పేర్కొన్నారు. తాను చూడని దైవ స్వరూపాలను, మహనీయుల అంశలను ప్రధాని మోదీలో చూశానని భరణి అభిప్రాయపడ్డారు. కేవలం ఆయన్ను చూడటమే కాకుండా, తాకడం, ఆయన చేతిని ముద్దాడటం ద్వారా తన జీవితం సార్థకమైందని ఆయన తన భావోద్వేగాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం తనికెళ్ల భరణి చేసిన ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# వారణాసికి బయలుదేరుదాం

## హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్



ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# మెగా మేనియాకు తెరలేచింది!

## 'పెద్ది' ట్రైలర్ డేట్ ఫిక్స్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను మే 18న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేయడంతో సోషల్ మీడియాలో సందడి మొదలైంది.

'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఒక రోజు ముందుగా, అంటే జూన్ 3న ప్రీమియర్ షోలు కూడా ప్రదర్శించనున్నారు. విభిన్నమైన కథాంశంతో, భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మరోసారి అదే ఫార్ములాతో అనిల్



టాలీవుడ్‌లో కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన డైరెక్టర్ అనిల్ రావిపూడి మరోసారి తన స్పీడ్ ప్లానింగ్‌తో ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అవుతున్నారు. విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ మల్టీస్టారర్ మూవీకి సంబంధించిన తాజా సమాచారం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. జులై నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుండగా, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ వేగంగా కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌ను అనిల్ రావిపూడి గత సినిమాల మాదిరిగానే అత్యంత వేగంగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడన్న వార్తలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాకు సంగీతాన్ని జీవీ ప్రకాష్ కుమార్ అందించనున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్స్ దాదాపు పూర్తయ్యాయని, పాత్రల డిజైనింగ్‌తో పాటు షూటింగ్ ప్లానింగ్ కూడా క్లియర్‌గా సిద్ధమైందని టాక్ వినిపిస్తోంది. జులైలో షూటింగ్ ప్రారంభించి నవంబర్ లేదా డిసెంబర్ నాటికి టోటల్ షూట్ కంప్లీట్ చేయాలనే టార్గెట్‌తో టీమ్ ముందుకు వెళ్తోందట. ఒక కమర్షియల్ మల్టీస్టారర్ సినిమాను కేవలం ఐదు నుంచి ఆరు నెలల్లో పూర్తి చేయాలనుకోవడం చిన్న విషయం కాదు. అయితే అనిల్ రావిపూడి వర్కింగ్ స్టైల్‌ను పరిశీలిస్తే ఇది అసాధ్యంగా కనిపించడం లేదు. గతంలో కూడా ఆయన చాలా తక్కువ సమయంలో సినిమాలను పూర్తి చేసి రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రధాన బలం ఫన్ ఎలిమెంట్స్ అని తెలుస్తోంది. స్క్రిప్ట్ స్టేజ్ నుంచే ఎంటర్‌టైన్మెంట్ అద్భుతంగా వర్కౌట్ అయిందని, డైలాగ్స్‌తో పాటు సిచ్యువేషనల్ కామెడీ కూడా సినిమాకు మెయిన్ ఎట్రాక్షన్ గా నిలుస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా వెంకటేష్ కామిక్ టైమింగ్, కళ్యాణ్ రామ్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిసొస్తే తెరపై కొత్త తరహా ఎంటర్‌టైన్మెంట్ కనిపించే అవకాశముందని అభిమానులు భావిస్తున్నారు. అనిల్ రావిపూడి స్టైల్‌కు తగ్గట్టుగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూనే మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేలా కథను డిజైన్ చేసినట్టు టాక్. ఇక ఈ ప్రాజెక్ట్ వేగంగా పూర్తవుతుండటంపై ఇండస్ట్రీలో మరో ఆసక్తికర చర్చ కూడా జరుగుతోంది. సాధారణంగా మల్టీస్టారర్ సినిమాల్లో డేట్స్ మేనేజ్‌మెంట్, ఆర్టిస్టుల కాల్షీట్స్, ప్రొడక్షన్ స్కేల్ కారణంగా షూటింగ్ ఎక్కువ కాలం పడుతుంది.

# విశ్వంభర పై భారీ అంచనాలు

## రెండు పార్టులుగా విడుదల అంటూ పుకార్లు



మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర' అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. 'అవునా.. నిజమా?' అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా మొత్తం విజువల్ ఫాంటసీ ప్రపంచం నేపథ్యంలో తెరకెక్కుతుండటంతో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీఎఫ్ఎక్స్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఫ్రేమ్‌పై జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం 'హను-మాన్' ఫేమ్ గౌర హరిని కూడా రంగంలోకి దింపినట్లు సమాచారం. మొత్తానికి 'విశ్వంభర' సాధారణ ఫాంటసీ చిత్రం కాకుండా, తెలుగు ప్రేక్షకులకు భారీ విజువల్ విందుగా నిలవబోతుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com